


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL   ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 05-05-2022   సంపుటి : 03   సంచిక : 230   పేజీలు : 4   వెల : రూ 3-00


# ప్రజలకు ఇబ్బంది రాకుండా భారీగా విద్యుత్ కొనుగోళ్లు

తాడేపల్లి: తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖపై ముఖ?యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ డిమాండ్–సప్లై, పూర్తిచేయాల్సిన ప్రాజెక్టులు, భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రాజెక్టులు తదితర అంశాలపై సీఎం సమీక్షించారు. వినియోగదారులకు ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో భారీగా విద్యుత్తును కొనుగోలు చేశామని అధికారులు తెలిపారు. మార్చిలో 1268.69 మిలియన్ యూనిట్లను రూ.1123.74 కోట్లు వెచ్చించి కొన్నామని, ఏప్రిల్‌లో 1047.78 మిలియన్ యూనిట్లు రూ.1022.42 కోట్లతో కొన్నామని అధికారులు పేర్కొన్నారు.డీబీటీద్వారా ఉచిత విద్యుత్తు డబ్బు రైతుల ఖాతాల్లో వేస్తామని, నేరుగా రైతులే చెల్లిస్తారని, దీనివల్ల విద్యుత్తు సేవలకు సంబంధించి రైతులు ప్రశ్నించగలుగుతారని సీఎం అన్నారు. శ్రీకాకుళంలో చేపట్టిన పైలట్‌ప్రాజెక్ట్ విజయవతం అయ్యిందని, 2020?21లో జిల్లాలో 26,083 కనెక్షన్లకు 101.51 ఎం.యు. కరెంటు ఖర్చుకాగా, 2021? 2022లో కనెక్షన్లు పెరిగి 28,393కు చేరినా 67.76 ఎం.యు. కరెంటు మాత్రమే వినియోగించారని అధికారులు తెలిపారు. 33.75 ఎం.యు. కరెంటు ఆదా అయ్యిందన్నారు.

దేశవ్యాప్తంగా బొగ్గు సరఫరాలో సంక్షోభం:విద్యుత్‌రంగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను సీఎంకు వివరించిన అధికారులుదేశవ్యాప్తంగా నెలకొన్న బొగ్గు సరఫరా సంక్షోభం, విద్యుత్ ఉత్పత్తి రంగంపై పడ్డ ప్రభావం తదితర అంశాలను వివరించిన అధికారులుఅంతర్జాతీయంగా, దేశీయంగా వచ్చిన పరిణామాలతో బొగ్గుకు తీవ్ర కొరత ఏర్పడిందన్న అధికారులు?బొగ్గు సరఫరాలో తీవ్ర అంతరాయంతో పలు రాష్ట్రాల్లో తీవ్ర కొరత ఉందన్న అధికారులుసరిపడా రైల్వే ర్యాక్స్‌ను సరఫరా చేయలేకపోతున్నారు. వెసల్స్ కూడా తగినంతగా అందుబాటులో లేకపోవడం, విదేశాల్లో బొగ్గు ధరలు విపరీతంగా పెరగడం...ఈ కారణాలన్నీ విద్యుత్తు కొరతకు దారితీశాయన్న అధికారులుమరోవైపు డిమాండు కూడా గతంలో కన్నా అనూహ్యంగా పెరిగిందన్న అధికారులుగడచిన మూడేళ్లుగా వర్షాలు బాగా కురిశాయని, భూగర్భజలాలు, బావుల్లో నీళ్లు పుష్కలంగా ఉండడం వల్ల వ్యవసాయరంగం నుంచి కూడా డిమాండ్ స్థిరంగా ఉందన్న అధికారులుమరోవైపు కోవిడ్ పరిస్థితుల తర్వాత పారిశ్రామిక ఉత్పత్తిరంగం పుంజుకుందని తెలిపిన అధికారులువేసవి ఉష్ణోగ్రతలు కూడా అధికస్థాయిలో ఉన్నాయని, ఫలితంగా అధిక వినియోగం ఉందని తెలిపిన అధికారులుఏప్రిల్ 8న అత్యధికంగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 12,293 మిలియన్ యూనిట్లకు చేరిందని, రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక డిమాండ్ ఇదని పేర్కొన్న అధికారులుఎంత ఖర్చైనా కొనుగోలు:వినియోగదారులకు ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో భారీ ఎత్తన విద్యుత్తును కొనుగోలు చేసిన విషయాన్ని సమావేశంలో తెలిపిన అధికారులుమార్చిలో సగటున రోజుకు రూ.36.5 కోట్లు ఖర్చు చేసి విద్యుత్ కొనుగోలు చేశామని, ఏప్రిల్‌లో సగటున రోజుకు రూ.34.08 కోట్లు వెచ్చించి కరెంటు కొన్నామన్న అధికారులు.వినియోగదారులు ఇబ్బంది పడకుండా, కరెంటు కోతలను అధిగమించడానికి, మార్చి నెలలో మొత్తంగా 1268.69 మిలియన్ యూనిట్లను రూ.1123.74 కోట్లు వెచ్చించి కొన్నామని, ఏప్రిల్‌లో 1047.78 మిలియన్ యూనిట్లు రూ.1022.42 కోట్లతో కొన్నామని తెలిపిన అధికారులుబొగ్గు విషయంలో రానున్న రెండు సంవత్సరాలు ఇలాంటి పరిస్థితులే కొనసాగుతాయన్న సంకేతాలు కేంద్రం నుంచి వచ్చాయన్న అధికారులుజనరేషన్ ప్లాంట్లకు కావాల్సిన బొగ్గులో కనీసం 10 శాతం వరకూ విదేశాల నుంచి తెచ్చుకోవాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారులు నొక్కిచెప్తున్నారని వెల్లడించిన అధికారులు.డిమాండ్‌ను అంచనా వేసుకుని ఆ మేరకు కార్యాచరణ చేసుకోవాలన్న సీఎంబొగ్గు కొనుగోలు విషయంలో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్న సీఎంఅనూహ్య డిమాండ్ ఉన్నా కొన్ని నెలల్లో పీక్ సమయాల్లోనూ మిగులు విద్యుత్తుసెకీతో ఒప్పందం కారణంగా సుమారు 45 మిలియన్ యూనిట్లు రాష్ట్రానికి దశలవారీగా అందుబాటులో వస్తోందన్న సీఎంమూడు సంవత్సరాల్లో మొత్తం మూడు దశల్లో అందుబాటులోకి సెకీ విద్యుత్తు వస్తోంది2023 చివరి నాటికి మొదటి దశలో సుమారు 18 మిలియన్ యూనిట్లు, రెండో దశలో సుమారు 18 మిలియన్ యూనిట్లు, మూడో దశలో సుమారు 9 మిలియన్ యూనిట్లు విద్యుత్ అందుబాటులోకి వస్తుందన్న సీఎందీంతో పాటు రాష్ట్రంలో కృష్ణపట్నంలో కొత్తగా 800 మెగావాట్లు, వీటీపీఎస్‌లో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ యూనిట్లు అందుబాటులోకి వస్తున్నాయి:85 శాతం పీఎల్‌ఎఫ్ అంచనా వేసుకుంటే మరో 30 మిలియన్ యూనిట్లు అందుబాటులోకి వస్తుందిమొత్తంగా 48 మిలియన్ యూనిట్లు అతిత్వరలో రాష్ట్రానికి అందుబాటులోకి వస్తోందిసీలేరులో



కొత్తగా 1350 మెగావాట్ల కొత్త ప్రాజెక్టును వీలైనంత వేగంగా పూర్తిచేయడానికి దృష్టిపెట్టాలి: సీఎండీపీఆర్ పూర్తయ్యిందని, త్వరలోనే టెండర్లు పిలుస్తున్నామన్న అధికారులుకృష్ణపట్నం నుంచి 800 మెగావాట్ల విద్యుత్తు.జులై?ఆగస్టు కల్లా కృష్ణపట్నం విద్యుత్తు వినియోగదారులకు అందనుందని తెలిపిన అధికారులు. విజయవాడ థర్మల్ కేంద్రంలో 800 మెగావాట్ల విద్యుత్పత్తి పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం ఆదేశం.పోలవరం పవర్‌ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపిన అధికారులుఇప్పటికే టన్నెల్స్ తవ్వకం పూర్తయ్యిందన్న అధికారులుఈ ప్రాజెక్టుల వల్ల పెద్ద ఎత్తున మిగులు విద్యుత్తును సాధించగలుగుతాంపారిశ్రామిక రంగానికి నిరంతర విద్యుత్తు సరఫరాపై మళ్లీ చర్యలు తీసుకోవాలిఆర్థిక వ్యవస్థపై ప్రతికూల పరిస్థితులు రాకుండా చూడాలివారి డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్తును సరఫరాచేయాలిఈ విషయంలో పారిశ్రామిక రంగ వ్యక్తులతో కలిసి ఒక కార్యాచరణ రూపొందించుకోవాలి వచ్చే వేసవిలో ఇలాంటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలిప్లాంట్ల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు సాధించాలిజెన్‌కో ఆధ్వర్యంలో ఉన్న ప్లాంట్లను అత్యుత్తమ సామర్థ్యంతో నిర్వహించాలన్న సీఎం85 శాతం పీఎల్‌ఎఫ్ సామర్థ్యంతో నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలుదీని వల్ల నాణ్యమైన విద్యుత్తు, మంచి ధరకే అందుబాటులోకి వస్తోంది

# సరికొత్తగా ఎ.పి.ఫైబర్ నెట్ సేవలు

సుమారు 50 లక్షల మందికి చేరేలా ప్రణాళికలు

ఆంధ్రాయూనివర్సిటీలో నెట్వర్క్ ఆపరేటింగ్ సెంటర్ ప్రారంభం

పరిశ్రమలు శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్

విశాఖపట్నం, మే 4 గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటివంటి ప్రజానీకానికి, పేదవారికి హైస్పీడ్ ఇంటర్నట్ సేవలు అందించేందుకు ఈ ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. బుధవారం ఉదయం ఆంధ్రావిశ్వవిద్యాలయంలో నూతనంగా అభివృద్ధి చేసిన ఎ.పి.ఫైబర్ నెట్వర్క్ ఆపరేటింగ్ సెంటర్ ను పి.గౌతమ్ రెడ్డి , చైర్మన్ ఎ.పి.ఎస్ .ఎఫ్ .ఎల్ వారితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో ఎనర్జీ డిపార్టుమెంటులో ఉన్నటివంటి ఎ.పి.ఫైబర్ నెట్ సేవలను ప్రస్తుతం పరిశ్రమ శాఖలో మార్చడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటైన గ్రామ సచివాలయాలు, రైతు బరోసా కేంద్రాలు , ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు ఫైబర్ నెట్ సేవలు అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. అదే విదంగా నాడు ? నేడు ద్వారా అభివృద్ధి చేసిన పాఠశాలలో ఫైబర్నెట్ సేవలు ఏర్పాటు చేసి విర్చువల్ తరగతులు నిర్వహించడం సులభతరమైనదన్నారు. గిరిజన ప్రాంతాలలో ప్రజలకు ఉచితంగా ఫైబర్నెట్ సేవలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టివి, ఇంటర్ నెట్, టెలిఫోన్ మూడు సర్వీసులను అందిస్తూ దేశంలోనే ఈ సేవలు అందిస్తున్న రాష్ట్రాలలో మనం ముందున్నామని తెలియజేసారు. ప్రస్తుతం సుమారు 10లక్షలు గృహ వినియోగదారులు మరియు 40 వేల వాణిజ్య వినియోగదారులను కలిగియున్నామని అన్నారు. భవష్యత్తులో సుమారు 50లక్షల మంది వినియోగదారులకు సేవలను అందించే ఉద్దేశ్యంతో ప్రణాళికలు జరుగుతున్నాయని తెలియజేసారు. అనంతరం పి.గౌతమ్ రెడ్డి , చైర్మన్ ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరం కాలంలో కోవిడ్ కారణంగా ఫైబర్ నెట్ సామాగ్రి దిగుమతి లేనందున నూతన కనెక్షన్ లు ఇవ్వడం కుదరలేదన్నారు. ప్రస్తుతం త్వరతగతిన సుమారు 20 లక్షల చందాదారులకు కనెక్షన్స్ వేయుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే నాలుగు నెలలో లక్ష కిలోమీటర్లు ఫైబర్ కేబుల్ వేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాయూనివర్సిటి వి.సి., పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణమోహన్ , ఎ.పి ఫైబర్ నెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత చింతమనేనికి హైకోర్టులో ఊరట



అమరావతి: తెలుగు దేశం పార్టీ నేత చింతమనేని ప్రభాకర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. వారం రోజుల క్రితం చింతలపూడిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న చింతమనేనిపై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా కేసు పై తదుపరి చర్యలను నిలిపి వేస్తూ ధర్మాసనం స్టే ఇచ్చింది. చింతమనేని ప్రభాకర్ తరుపున హైకోర్టులో పోసాని వెంకటేశ్వర్లు, కె.ఎం.కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు.

# అక్రమ లౌడ్‌స్పీకర్లు తొలగించే వరకు చాలీసా వల్లిస్తాం: రాజ్ థాకరే




ముంబై: మసీదుల వద్ద అక్రమ లౌడ్‌స్పీకర్లను తొలగించనంత వరకు హనుమాన్ ఛాలీసా వల్లిస్తూనే ఉంటామని రాజ్ థాకరే వార్నింగ్ ఇచ్చారు. భారీ సౌండ్లు వచ్చే లౌడ్‌స్పీకర్లను మసీదుల నుంచి తీసి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ లౌడ్‌స్పీకర్లను తొలగించనంత వరకు తమ ఆందోళన కొనసాగుతూనే ఉంటుంని థాకరే అన్నారు. రాష్ట్రంలో శాంతి కావాలని, ఇవాళ 135 మసీదులు సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించాయని, వాటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని పోలీసుల్ని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎంఎన్ఎస్ కార్యకర్తలపైనే చర్యలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మసీదులే కాదు చాలా వరకు ఆలయాల్లో భారీ లౌడ్‌స్పీకర్లు ఉన్నాయన్నారు. లౌడ్‌స్పీకర్ల అంశం మతపరమైంది కాదు అని, అదో సామాజిక సమస్య అని రాజ్ థాకరే తెలిపారు.

# ఉత్సాహం, ఆరోగ్యం కోసం వేసవి శిక్షణా క్రీడలు : మంత్రి రోజా



విజయవాడ మున్సిపల్ క్రీడా మైదానంలో

అమరావతి : రెండేండ్ల పాటు కొవిడ్‌తో ఆటలకు దూరమైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల్లో ఉత్సాహం నింపేందుకు వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించినట్లు ఏపీ మంత్రి రోజా పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో ఇవాళ వేసవి శిక్షణా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఆటలు ఆరోగ్యాన్ని ఇవ్వటంతో పాటు పతకాలను తెచ్చిపెడతాయని అన్నారు.శాప్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 48 క్రీడా విభాగాల్లో 1,670 వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వెల్లడించారు.

# రాష్ట్రంలో గాలివాన బీభత్సం..

అన్నదాతకు తీరని శోకం



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీరని నష్టం తెచ్చిపెట్టింది. భారీ వర్షాలకు పంటలు నేలకొరిగాయి. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నల్లగొండ, సిద్దిపేట, జగిత్యాల జిల్లాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మరణించగా, రెండు కాడెద్దులు, 43 మేకలు మృతిచెందాయి. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నగరాన్ని వర్షం ముంచెత్తింది. ఈదురు గాలులతో పలుచోట్ల చెట్లు, ఫ్లెక్సీలు విరిగిపడ్డాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచిపో యింది. వెంటనే రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరం చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దవడంతో.. రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. భారీ వర్షానికి రహదారులు చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్? సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నల్గొండ, సిద్దిపేట జిల్లాల్లో పిడుగుపడి ఇద్దరు మృతి చెందారు.

# సీఎం వైఎస్ జగన్ తిరుపతి పర్యటన.. షెడ్యూల్ ఇదే

అమరావతి: (గురువారం) తిరుపతిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరనున్న సీఎం, 11.05 గంటలకు తిరుపతి ఎస్వీ వెటర్నరీ కాలేజ్ గ్రౌండ్స్‌కు చేరుకుంటారు. ఆ తర్వాత 11.20 గంటలకు ఎస్వీ యూనివర్శిటీ స్టేడియం చేరుకుని 'జగనన్న విద్యాదీవెన' కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సంభాషణ, అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు.ఆ తర్వాత 12.55 గంటలకు శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేరుకుంటారు. అక్కడ టీటీడీ చిన్నపిల్లల ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి భూమిపూజలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం అక్కడి నుంచి టాటా కేన్సర్ కేర్ సెంటర్ (శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ హాస్పిటల్)కు చేరుకుని నూతన ఆసుపత్రిని ప్రారంభిస్తారు. కార్యక్రమం అనంతరం 2.25 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి 3.35 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.



# సంపాదకీయం

గురువారం 05-05-2022

## యుద్ధానికి ముగింపు దిశగా అడుగులు

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటుచేసుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఓవైపు రష్యా దూకుడును పెంచిందంటూ కథనాలొస్తుండగా.. మరోవైపు పుతిన్ ఆరోగ్యంపై కూడా చాలా వార్తలొస్తున్నాయి. ఆయనకు క్యాన్సర్ సోకిందని, ఆ చికిత్స కోసం ఆయన కొన్ని రోజులు అధ్యక్ష బాధ్యతలను తన అనుంగు సహచరుడు నికోలాయ్ పట్రుషేవ్‌కు అప్పగిస్తారని కూడా కథనాలు వస్తున్నాయి. పుతిన్ కంటే పట్రుషేవ్ మరింత దూకుడు స్వభావి అని కూడా సమాచారం. ఇదే జరిగితే రష్యన్ దళాల దూకుడు మరింతగా ముదురుతుందని అంటున్నారు. అసలే ఉక్రెయిన్‌పై రష్యా సేనలు విరుచుకుపడుతున్నాయి. వారిని ఉక్రెయిన్ దళాలు ధీటుగా ఎదుర్కొంటున్నాయి. ప్రధాన నగరాలే టార్గెట్‌గా రష్యన్ క్షిపణుల వర్షం కురుస్తోంది. ఇప్పటికే అనేక మంది ఉక్రేనియన్లు దేశం విడిచి పారిపోయిన పరిస్థితి. దాదాపు 55 లక్షల మంది శరణార్థులుగా మారారని అంచనా. మారియుపోల్ నగరం రష్యా సేనల వశం అయింది. ఇక ఖెర్సాన్‌లో భీకర యుద్ధం కొనసాగుతోంది. ఒడెస్సా పోర్ట్ సిటీపై బాంబుల వర్షం కురుస్తోంది. తాజాగా ఒడెస్సా ఎయిర్ పోర్టుపై రష్యా దాడులకు తెగబడింది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మరో కీలక అడుగు వేసేందుకు పావులు కదుపుతున్నారు. తన ఉక్కు పిడికిలిలో బంధించిన ప్రాంతాలను రష్యాలో శాశ్వత భాగాలుగా మార్చేసేందుకు యత్నాలు చేస్తున్నట్లు పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఉక్రెయిన్ తూర్పుభాగంపై తన పట్టును బిగించేందుకే ఈ ప్రయత్నాలని అమెరికన్ ఇంటెలిజెన్స్ హెచ్చరించింది. ఖెర్సాన్ వంటి ప్రాంతాల్లో తీవ్రమైన ప్రతిఘటన ఎదురవుతున్నప్పటికీ రష్యా తన ప్రయత్నాలను ఆపడం లేదని తెలుస్తోంది. ఈ మేరకు ఇంటలిజెన్స్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. 2014లో క్రిమియాను ఆక్రమించుకొన్న తర్వాత కూడా రష్యా ఇదే వ్యూహాన్ని అనుసరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాయి. ఇదిలా వుండగా.. రష్యా ఆక్రమించుకున్న ఏరియాల్లో ప్లెబిసైట్ నిర్వహించే యోచనలో వున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతాల్లో రష్యన్ భాష మాట్లాడే వారు అధికంగా వుండడంతో రష్యాకు అనుకూలంగా ప్లెబిసైట్ ఫలితం తేలే అవకాశం వుందని, తద్వారా వాటిని రష్యాలో కలిపేసుకోవడమో.. లేక తమకు అనుకూలంగా వుండే వారితో అక్కడ పాలకులను ఎంపిక చేయడమో రష్యన్ వ్యూహం కావచ్చని అంతర్జాతీయ అంశాల విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా నిర్వహించనున్న ప్లెబిసైట్ డొనెట్స్క్, లుహాన్స్క్ లేదా ఖెర్సాన్ ప్రాంతాల్లో జరిగే అవకాశం వుంది. డాన్ బాస్ ఏరియాలో ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. ఉక్రెయిన్‌ను వీడి రష్యాతో కలిసేందుకు అక్కడి ప్రజల మద్దతు ఉందని చెప్పేందుకే ఈ చర్య చేపట్టనుంది. దీంతోపాటు తనకు నమ్మకమైన వ్యక్తులను అక్కడి పాలకులుగా పుతిన్ నియమించే అవకాశం కూడా ఉంది. వాస్తవానికి ఈ ఓటింగ్ అనేది ఓ ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం విలీనం చేసుకొన్నామని చెప్పుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటువంటి వ్యూహాలను రష్యా అనుసరించడం కొత్తేమీ కాదని అమెరికా చెబుతోంది. 2014లో క్రిమియాను ఆక్రమించుకున్నప్పటి నుంచి రష్యా వ్యూహం ఇదే ధోరణిలో కొనసాగుతోంది. రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో కనుక రెఫరెండం నిర్వహిస్తే చర్చలకు శాశ్వతంగా తలుపులు మూసుకుపోయినట్లేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఇటీవలే హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై దురాక్రమణ ప్రారంభమవడానికి అంటే ఫిబ్రవరి 24కు రెండు రోజుల ముందు డొనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాలను కీవ్ నుంచి విడిపోయిన స్వతంత్ర భాగాలుగా మాస్కో గుర్తించింది. ఆ తర్వాత అక్కడ శాంతి నెలకొల్పేందుకంటూ పీస్ కీపింగ్ దళాలను పంపింది. దానికి స్పెషల్ మిలిటరీ యాక్షన్‌గా నామకరణం చేసింది. మరో పక్క ఖెర్సాన్ పట్టణాన్ని ఆక్రమించిన తర్వాత రష్యా అక్కడ తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి యత్నాలు చేసింది. ఖార్కీవ్ సిటీని తొలుత ధ్వంసం చేసింది. గత నెలా పదిహేను రోజులుగా మారియుపోల్ సిటీని రణక్షేత్రంగా మార్చింది. దాంతో సిటీ మొత్తం విధ్వంసానికి గురైంది. ఉక్రెయిన్ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఆ దేశపు కరెన్సీని నిలిపిసి.. రష్యన్ రూబుల్స్ చలామణి చేయడానికి యత్నాలు మొదలుపెట్టింది. రెఫరెండం వంటి చర్యలను యూరోపియన్ దేశాలు యుద్ధానికి ముగింపుగా భావించి సహిస్తాయని పుతిన్ అంచనా వేస్తున్నట్లు ది అట్లాంటిక్ కౌన్సిల్ సభ్యుడు డెనియల్ ఫ్రెడ్ అభిప్రాయపడ్డారు. అయితే బుచాలో నరమేధం వంటివి చూశాక పుతిన్ ఆక్రమణను పశ్చిమదేశాలు అంగీకరించవని పేర్కొన్నారు. యుద్ధం ప్రారంభించిన నాటి నుంచి కీవ్ సహా కీలక నగరాలపై రష్యా దళాలు తీవ్రమైన దాడులు చేశాయి. కొన్ని నగరాలను ఆక్రమించాయి. కానీ, ఆతర్వాత వాటిని నిలబెట్టుకోకుండా వదిలేసి వెళ్లిపోయాయి. తాజాగా రష్యా దళాలు ఇజ్యూమ్ పట్టణంపై దాడులు మొదలుపెట్టాయి. ఉక్రెయిన్‌పై దాడికి వచ్చిన దళాల్లో నాలుగో వంతు ఇప్పటికే దెబ్బతిన్నాయని బ్రిటిష్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దెబ్బతిన్న దళాలను తిరిగి నిర్మించుకోవాలంటే రష్యాకు రెండు దశాబ్దాలు పట్టొచ్చని పలు యూరోపియన్ దేశాలు అంచనా వేస్తున్నాయి. అయితే పునర్నిర్మాణానికి ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహకరిస్తామని అమెరికాతోపాటు పలు యూరోపియన్ దేశాలు చెబుతున్నాయి. ఇంకో పక్క పశ్చిమ దేశాల ఆయుధ ప్రవాహం ఉక్రెయిన్‌లో పెరిగిపోతోంది. మరోపక్క లాజిస్టిక్స్, ఇతర వైఫల్యాలతో రష్యా దళాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మే9వ తేదీన రష్యాన్ విక్టరీ డే నాటికి పుతిన్ మరిన్ని విజయాలు నమోదు చేయాలి లేదా ఆ రోజే యుద్ధానికి ముగింపు ప్రకటన చేయాలి. ఈస్ట్ ఉక్రెయిన్‌ను రష్యాలో విలీనం చేసుకోవడం అంత సులభంగా కనిపించడం లేదు. ఎందుకంటే ఉక్రెయిన్‌కు అమెరికా సహా పలు దేశాల ఆయుధ సరఫరా ఊపందుకుంది. తమ దగ్గరున్న పరిమిత ఆయుధ సంపత్తితోనే ఉక్రెయిన్ సైన్యం రష్యన్ దళాలకు చుక్కలు చూపించింది. ఆ తర్వాత అమెరికా పంపిన యాంటి ట్యాంకర్ మిస్సైళ్ళతో రష్యాను తోక ముడిచేలా చేసింది. అమెరికా ఇటీవల ప్రకటించిన 800 మిలియన్ డాలర్ల సాయంలో భాగంగా ఎం777 శతఘ్నులను ఉక్రెయిన్‌కు అందజేస్తోంది. కెనడా కూడా ఆయుధ సాయం అందిస్తోంది. వీటిని యుద్ధక్షేత్రాలకు హెలికాప్టర్లు లేదా వాహనాలకు అమర్చి లాక్కొని వెళ్లవచ్చుంటున్నారు. ఇప్పటికే అమెరికా చెప్పిన వాటిలో సగానికిపైగా డెలివరీ చేసినట్లు పెంటగాన్ ప్రకటించింది. అమెరికా అత్యాధునిక గైడెడ్ షెల్స్‌ను కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఇవి జీపీఎస్ ఆధారంగా నిర్దేశిత లక్ష్యాన్ని నాలుగు మీటర్లు అటు ఇటుగా ఛేదిస్తాయి. శతఘ్నుల దాడికి ముందు డ్రోన్లను ఉపయోగించి ఉక్రెయిన్ కచ్చితమైన లక్ష్యాలను గుర్తిస్తోంది.

## భీమవరం మున్సిపాల్టీల్లో వాకీ టాకీలు

ఏలూరు, మే 4, భీమవరం మున్సిపాలిటీ పరిధిలో సిబ్బందికి త్వరలో వాకీటాకీలు అందుబాటులోకి రానున్నాయి. పాలన పరంగా, మౌలిక వసతులైన తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ఇతర ఏ సమస్య ఉన్నా వేగంగా అధికారులు, సిబ్బంది స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించడమే లక్ష్యంగా వీటిని వినియోగించనున్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచన మేరకు మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపాలిటీకి 80 వాకీటాకీల కోసం రూ.25 లక్షల నిధుల మంజూరు కోసం ప్రతిపాదించారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో 46 సచివాలయాలు ఉన్నాయి. వాటికి ఒక్కొక్కటి చొప్పున వాకీటాకీలు అందిస్తారు. ఆయా వార్డుల పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజలు సచివాలయ సిబ్బందికి గాని, అధికారులకు నేరుగా గాని తెలియజేసినప్పుడు ఆ సమస్య సత్వర పరిష్కారం కోసం సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు వాకీటాకీలను ఉపయోగిస్తారు. ఏదైనా అగ్నిప్రమాదం, తుపానులు, వరదల సమయంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించాల్సిన సమయాల్లో ఉన్నతాధికారులకు వాకీటాకీ ద్వారా సచివాలయ సిబ్బంది సమాచారం తెలియజేసి సాయం అందేలా చేయడానికి వీటిని వినియోగిస్తారు. తద్వారా ఉన్నతాధికారులు సత్వర ఆదేశాలు జారీ చేయడానికి ఇవి ఉపకరిస్తాయి. మున్సిపల్ కమిషనర్, సెక్షన్ ముఖ్య అధికారులు ప్రతిరోజూ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందించడంలో వారిని అప్రమత్తం చేయడానికి, పాలన పరంగా సేవలు వేగవంతం చేయడానికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఉపయోగపడతాయి. ఏదైనా సమాచారం అందరికీ ఒకేసారి చేరడం ఇందులో ప్రధాన సౌలభ్యం. సచివాలయాల్లో విధుల్లో ఉండే ఇమ్యూనిటీ సెక్రటరీలు, హెల్త్ సెక్రటరీలు, ఇతర సిబ్బంది వీటిని వినియోగించేందుకు అవకాశముంటుంది. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వద్ద కూడా వాకీటాకీలు ఉండటం వల్ల సమస్య వెంటనే వారి దృష్టికి వెళుతుంది. వాకీటాకీల వ్యవస్థ నూతన పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం మున్సిపాలిటీ తొలిసారిగా వినియోగించనుంది. 20 ఏళ్ల క్రితం ఇదే మున్సిపాలిటీ వాకీటాకీలను ఉపయోగించినట్టు అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు టెక్నాలజీ పెరగడం, సిబ్బంది పుష్కలంగా అందుబాటులో ఉండటంతో వీటి ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. భీమవరం పట్టణంలో అత్యంత ఎత్తులో ఉండే బీఎస్ఎన్ఎల్ లేదా ప్రైవేట్ టవర్లకు అనుసంధానం చేసి నిరంతరం సిగ్నల్స్ ఇబ్బంది లేకుండా వాకీటాకీలు పనిచేసేలా చర్యలు తీసుకుంటారు.

## సజ్జలపై గుర్రుగా తాజా మాజీలు

నెల్లూరు, మే 4, వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. తాడేపల్లి ప్యాలెస్‌లో బాగా వినపడే పేరు.. సజ్జల రామకృష్ణారెడ్డి. ముఖ్యమంత్రి వైయస్ జగన్ సలహాదారుడిగా పేరుకే ఉన్నా.. సజ్జల మాత్రం అన్ని తానే అయి.. జగన్ ప్రభుత్వాన్ని నడిపించేస్తారనే టాక్ అయితే సదరు ప్యాలెస్‌లోనే కాదు.. ప్రతిపక్ష టీడీపీలో సైతం ఉంది. అందుకే ఆయన్ని సకల శాఖల మంత్రి అంటూ ఓ టాగ్ లైన్ కూడా తగిలించేశారీ పసుపు పార్టీ నేతలు. జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఆయన వెనుక విజయసాయిరెడ్డి ఉండి నడిపిస్తే.. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన వెనుక సజ్జల ఉండి నడిపిస్తున్నారని... అందుకే నడిచేవాడు వైయస్ జగనే అయిన ఆయన్ని నడిపించేవాడు మాత్రం సజ్జల అనే టాక్ అయితే ఫ్యాన్ పార్టీలో ఫ్యాన్ తిరిగినట్లు తెగ తిరుగుతోంది. ఇటీవల వైయస్ జగన్ కొత్త కేబినెట్ కొలువు తీరింది. అందులో 11 మంది పాత వారినే ఉంచి.. మరో 14 మందిని కొత్తవారికి మంత్రి పదవులు కట్టబెట్టడంలో ఈ సజ్జల వారు తన అగ్‌మార్కు రాజకీయాన్ని చూపించారని మంత్రి పదవులు ఆశించి భంగపడిన ఎమ్మెల్యేలు తెగ చెవులు కొరుక్కుంటున్నారని సమాచారం. అదీకాక.. ఎన్నికల్లో గట్టి పోటి ఇచ్చి.. గెలిచిన ఎమ్మెల్యేలు.. అంటే పవన్ కల్యాణ్‌పై భీమవరం, గాజువాకలో గెలుపొందిన ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, తిప్పల నాగిరెడ్డి, మంగళగిరిలో నారా లోకేశ్‌పై గెలుపొందిన ఆళ్ల రామకృష్ణారెడ్డిలాంటి వాళ్లకు మంత్రి పదవులు కట్టబెట్టకుండా.. ఇలా పార్టీలోకి వచ్చి.. అలా అసెంబ్లీ టికెట్ తీసుకుని అలా అలా గెలిచి... అసెంబ్లీలోకి అడుగు పెట్టిన వారికి.. అదీ కూడా కీలక మంత్రి పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సబబు అని ఫ్యాన్ పార్టీలోని ఓ వర్గం ఆగ్రహంతో లొలోపల కుతకుతలాడిపోతుందట. ఇదంతా.. సజ్జల వారి య్వారమంటూ ఈ సకల శాఖల మంత్రిపై సదరు వర్గం వ్యంగ్య బాణాలు సంధిస్తోందట. వచ్చేది ఎన్నికల సీజన్.. మళ్లీ కేబినెట్ కూర్పు ఉండదు.... ఉండబోదు. అలాంటి వేళ... కేబినెట్ కూర్పు అంటే ఆచి తూచి అడుగులు వేయాలి. ఆ క్రమంలో ప్రతిపక్ష పార్టీల్లోని కీలక నేతలపై గెలుపొందిన వారిని ఎంపిక చేసి.. వారికి కీలక మంత్రి పదవులు కట్టబెట్టి.. వారి వారి నియోజకవర్గాల్లో అభివృద్ధిని పరుగులు తీయించాలి. కానీ అలాంటివి ఏమీ లేకుండా.. ఎవరెవరినో మంత్రి పదవులు కట్టబెట్టడం ఏమిటని వారంతా సందేహం వ్యక్తం చేస్తున్నారట. మరోవైపు తాజాగా మాజీ మంత్రులు అయిన వారిలో చాలా మంది అంతా సజ్జల వారే చేశారంటూ ఆయనపై నిప్పులు చెరుగుతు న్నారు. అందుకు మేకతోటి సుచరిత ఎపిసోడే ఓ ఉదాహరణ. కొత్త మంత్రులు పేర్లు ప్రకటించగానే.. ఆమె నివాసం వద్ద సుచరిత అభిమానులు అయితే సజ్జలపై ఓ రేంజ్‌లో దుమ్మెత్తి పోయడమే కాదు.. రచ్చ రచ్చ చేసి పెట్టారు. ఇక సీఎం జగన్ సమీప బంధువు బాలినేని అలకపాన్పు ఎక్కితే.. ఆయన ఇంటికి సజ్జల కాలిగాలిన పిల్లిలా ముచ్చటగా మూడు సార్లు వెళ్లి వచ్చారు. అలాగే పాత కేబినెట్‌లో 11 మందిని మళ్లీ కొత్త కేబినెట్‌లో మంత్రులుగా కొనసాగించడంపై.. నాటి వారి సహచరులు అయితే .. వాళ్లు చేసిన పుణ్యమేమిటి? మనం చేసిన పాపమేమిటని వారు..అయిన తమ తమ సహచరుల వద్ద ప్రశ్నించుకొంటున్నట్లు ఓ టాక్ అయితే సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అందుకే అప్పుడెప్పుడో కె. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ఆకలి రాజ్యం సినిమా అర్థమైందీ. నిన్న కాక మొన్న బాపు దర్శకత్వంలో వచ్చిన రామరాజ్యం సినిమా కూడా అర్థమైందీ. కానీ జగన్ డైరక్షన్‌లో వస్తుందో లేక సజ్జల సొంత డైరెక్షన్‌లో వస్తున్న ఈ సజ్జల రాజ్యం మాత్రం అర్థం కావడం లేదని మంత్రి పదవులు పోయి తాజా తాజాగా మాజీలు అయిన వారు... మంత్రి పదవులు వస్తాయని తెగ ఆశ పడి తీవ్రంగా భంగ పడ్డవారంతా ఓ చర్చకు తెర తీసినట్లు ఫ్యాన్ పార్టీలో గుసగుసలు తారాస్థాయికి చేరాయని తెలుస్తోంది.

## రోజమ్మ మధ్యవర్తిత్వం



తిరుపతి, మే 4, మంత్రి ఆర్కే రోజా సినిమాల నుంచి రాజకీయాలలోకి వచ్చారు. ఇప్పుడు రాజకీయ వేదికలపై సినిమా చూపిస్తున్నారు. ఏపీ మంత్రులందరిలోనూ రోజా స్పెషల్. ఆమె ఒక్క మాటలో చెప్పాలంటే సీతమ్మ వంటి వారు. ఎవరి మాటా వినరు. ఆమెకు ఏం అనిపిస్తే అది మాట్లాడేస్తారు. ఏం అనిపిస్తే అది చేసేస్తారు. రోజా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తల్లి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయలక్ష్మితో హైదరాబాద్ లో భేటీ అయ్యారు. ఇటీవల వైసీపీలో జరిగిన పరిణామాలతో ఎవరూ విజయమ్మతో భేటీకి ఆసక్తి చూపించడం లేదు. కొత్త మంత్రులెవరూ కనీసం ఆమె పేరు కూడా తల్చుకోలేదు. కొఅసలు విజయమ్మ వైసీపీ గౌరవాధ్యక్షురాలు అని దాదాపు అందరూ మరచిపోయారు. కానీ రోజా మాత్రం ప్రత్యేకంగా గుర్తుంచుకుని మరీ హైదరాబాద్ వెళ్లి ఆమెతో భేటీ అయ్యారు. ఇప్పుడు ఇదే విషయం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో ఉన్న షర్మిల నివాసంలో రోజా విజయమ్మతో భేటీ అయ్యారు. తనకు మంత్రి పదవి లభించిన సందర్భంగా విజయమ్మ ఆశీస్సులు తీసుకోవాలని కొంత కాలంగా రోజా ప్రయత్నిస్తున్నారని ఇప్పటికి కుదిరిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశానికి రాజకీయ ప్రాధాన్యత లేదని ఆ వర్గాలు అంటున్నప్పటికీ, జగన్ తల్లి విజయమ్మ, సోదరి షర్మిలలను దూరంగా పెడుతున్న నేపథ్యంలో రోజా ప్రత్యేకంగా విజయమ్మతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు రెండు గంటల పాటు విజయమ్మతో భేటీ అయిన రోజా తెలుగు రాష్ట్రాల రాజకీయాలతో పాటు తెలంగాణలో షర్మిల పాదయాత్రకు వస్తున్న స్పందన పైనా చర్చించినట్లు చెబుతున్నారు. ఇక అంతకు ముందు కూడా రోజా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ సమయంలో కేటీఆర్ ఏపీలో సౌకర్యాలపై చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు భగ్గు మంటున్నారు. రోజా కేసీఆర్ ను కలవడానికి ఆ టైంను ఎన్నుకోవడంపైనా పార్టీలో ఒకింత అసంతృప్తి వ్యక్తమైంది. ఇప్పుడు పార్టీ అధినేతకు కనీస సమాచారం ఇవ్వకుండా విజయమ్మతో భేటీ అయ్యారు. ఇంతకీ రోజా విజయమ్మతో భేటీ కావడం వెనుక ఉన్న వ్యూహమేమిటి? జగన్ అంగీకారంతోనే ఆమె విజయమ్మను కలిసి ఉంటారనీ ఒక వాదన వినిపిస్తున్నది

## ప్రభుత్వ వైఖరితో తీవ్రంగా నష్టపోతున్న రైతన్న

కోరుట్ల మే 04 టీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి తో తెలంగాణా రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండిపడ్డారు. బుధవారం కోరుట్ల నియోజకవర్గం లోని ఐలాపూర్ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కృష్ణారావు సందర్శించిన ఆనంతరం స్థానిక పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేశారని కానీ నేటి వరకు ఒక్కధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని కృష్ణారావు ఆరోపించారు. గత రాత్రి వర్షం పడటం వల్ల కొనుగోలు కేంద్రం లో ఉన్న ధాన్యం అంత తడిసి పోయిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయరని అలాగే కొందరు రైతులు సన్నరకం వడ్ల ను క్వింటాలు కు రూ.1600 చొప్పున ప్రయివేట్ రైస్ మిల్లర్ల కు అమ్ముకుంటున్నారని ,సన్న రకం వడ్ల కు క్వింటాలుకు రూ. 2500 చొప్పున మద్దత్తు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొక్కటని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రైతుల సమస్యల పట్ల ఏమాత్రం పట్టింపు లేకుండా నిమ్మకు నిరేత్తిన విధంగ ఉన్నాడని విమర్శించారు. ఎమ్మెల్యే గ్రామాలను సందర్శించి రైతుల సమస్యలు

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, కానీ నేటికి ఒక్కధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదు**

**టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు**

తెలుసుకుని పరిష్కారం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ధాన్యం త్వరగా కొనుగోలు చేయించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కు లేదా అని సూటిగా ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కు రైతుల ఉసురు తప్పకుండ తగులుతుందని కృష్ణారావు అన్నారు.

తడిసిన ధాన్యాన్ని అలాగే కల్లాలలో ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధర చెల్లించి వెంటనే కొనుగోలు చేయాలనీ జువ్వాడి కృష్ణారావు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం,జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శశింధర్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ , ఐలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి పుల్లారెడ్డి, రైతులు ఉన్నారు.

## మంత్రుల్లో భయం భయం ?

విజయవాడ, మే 4, కొత్త మంత్రులు వచ్చారు. వారి సంఖ్య 14 మంది.. పాతవారే 11 మంది.. మొత్తం 25..అయినా జగన్ తెలివిగా మరో ఇరవైదు మందికి అవకాశం ఇవ్వనున్నారు. వీరిని జిల్లాలకు సంబంధించి అభివృద్ధి మండళ్ల చైర్మన్లుగా నియమించనున్నారు. అంటే వీళ్లకు కూడా క్యాబినెట్ ర్యాంక్ ఉంటుంది. మంత్రి హోదాలోనే వీళ్లంతా జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల, నియోజకవర్గాల పర్యటనల్లో తిరుగాడుతుంటారు. ప్రస్తుతానికి వీరంతా జగన్ నోటిఫై చేసిన 26 జిల్లాలకు అధ్యక్షులుగా ఉన్నారు. ఆ విధంగా వీళ్లు వైసీపీ పనులు చక్కదిద్దుతున్నారు. క్షేత్ర స్థాయిలో వీళ్లింకా యాక్టివ్ కాలేదు. అందుకు కారణంగా వీళ్లంతా జిల్లా అధ్యక్షులుగానో లేదా రీజనల్ కో ఆర్డినేటర్లుగానే ఉండడం వల్ల వీరు పార్టీకి ఉపయోగపడతారు సరే కానీ తరువాత మాకేంటి లాభం అన్న విధంగా ఉన్నారు. అందుకే పార్టీ పదవులు దక్కిన వారెవ్వరూ హ్యాపీ గా లేరు. పార్టీ పదవులు అందుకున్నా జిల్లా స్థాయిలో వీరు యాక్టివ్ కావడం అన్నది జరగని పని అని కూడా తేలిపోయింది. గతంలో చేసిన మంత్రులు అదేలేండి మాజీలు పదవీచ్యుతులు అవ్వగానే ఇంటికే పరిమితం అయిపోయారు. కొందరు మాత్రం తెలివిగా తమ బాధ్యతల్లో కొంత భాగం తమ వారసులు చూసుకుంటారు అని చెప్పి తప్పుకుంటున్నారు. ఆ విధంగా వీళ్లంతా ఎండలు కారణంగా ఇంటికే పరిమితం. ఇంకా చెప్పాలంటే పదవి లేని కారణంగా చాలా విషయాల్లో తమకు ప్రాధాన్యం ఎక్కువగా దక్కకపోవడం వల్ల ఇంటికే పరిమితం. ఇక త్వరలో గడగడపకూ వైస్సార్సీపీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంటే వీళ్లంతా సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి.. ఏ విధంగా ప్రభుత్వ పాలన ఉంది అన్నది తెలుసుకోవాలి. క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి అడిగి రావాలి. కానీ సంక్షేమ ఫలాలు ఎంతమంది అందుకుంటున్నారు పోనీ అర్హులకే అన్నీ అందుతున్నా రాష్ట్ర జనాభా వీరి వాటా ఎంత? చాలా అంటే చాలా తక్కువ. మరి సంక్షేమ పథకాలు అందని వారు తిరుగుబాటు చేస్తే ఏమవ్వాలి? అందుకే మంత్రులకు భయం..ఎమ్మెల్యేలకూ భయం. ఎంపీలకూ భయం. సమాజంలో సంక్షేమం ఒక్కటే ప్రాథమిక హక్కు అని అనుకుంటే మిగిలిన మౌలిక వసతుల కల్పన కూడా ప్రాథమిక హక్కులే ! వాటిని వదిలి ఎలా ఉంటారని ? ప్రాధాన్యం ఇవ్వకుండా ఉంటారని?

## మరో రికార్డులో వైసీపీ



విజయవాడ, మే 4,తెలంగాణ కన్నా ఆంధ్రా చాలా విషయాల్లో దూసుకుపోవడం అన్నది ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలకు సంకేతం అని వైసీపీ వర్గాలు అంటున్నాయి. ఆ విధంగా జగన్ ఓ మంచి ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకుంటున్నారు అన్నది వారి మంచి అభిప్రాయం. ఇంకా చెప్పాలంటే సదాభిప్రాయం. రాష్ట్రాన్ని పరుగులు తీయించడమే కాదు మోడీ దగ్గర తిరుగులేని మెజార్టీ తో మళ్లీ తన పార్టీ సభ్యులను తీసుకుని వెళ్లనున్నారు కూడా ! ఈకోవలో ఆ తోవలో నిరంతరం ఆయన పనిచేస్తూనే ఉన్నారు. ఇక రాష్ట్రానికి వచ్చే ఆదాయం విషయంలో ముఖ్యంగా సంబంధిత పెంపు విషయంలో ఎప్పటి నుంచో అధికారులను పరుగులు తీయిస్తూనే ఉన్నారు. అయితే ఆయన శైలి కాస్త భిన్నం. కఠినంగా ఏమీ మాట్లాడరు కానీ చేయించాల్సిన పనులు మాత్రం ఆఘమేఘాల పూర్తి చేయిస్తారు. అందుకు తాజాగా జీఎస్టీ వసూళ్లే తార్కాణం. ఇటీవల కాలంలో ఉద్యోగులకూ, జగన్ సర్కారుకూ మధ్య దూరం పెరిగిందన్న మాట తరుచూ వినిపిస్తోంది. కానీ అవేం లేవని నిన్నుటి వేళ జీఎస్టీ వసూళ్లే తేల్చేయి. ముఖ్యంగా ఎంప్లాయ్ ఫ్రెండ్లీ సర్కారు తమదని పదే పదే చెబుతున్న జగన్ ఆ మాటను నిజం చేస్తున్న విధంగానే ఉంటున్నారు. అదే పనిగా వారిపై ఒత్తిడి తీసుకురావడం, పిలిచి క్లాసులు ఇవ్వడం వంటివి ఆయన నైజంలో ఉండవు కానీ చెప్పాల్సిందేదో స్పష్టంగా చెప్పి పంపుతారు. మంచి ఫలితాలు తీసుకువస్తే పిలిచి అభినందిస్తారు. ఆ విధంగా జీఎస్టీ వసూళ్లలో ఏపీని దక్షిణాదిలోనే టాప్ పొజిషన్ లో నిలబెట్టారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది వసూళ్లలో వృద్ధి అనూహ్యంగా ఉంది. ఇంకా చెప్పాలంటే గత ఏడాది కన్నా ఈ ఏడాది వృద్ధి 23 శాతం అధికంగా ఉంది. తెలంగాణలో మాత్రం వృద్ధి 16 శాతంగానే నమోదు అయింది. ఈలెక్కన ఏపీ సర్కారు తరఫు నుంచి కేంద్ర ప్రభుత్వ ఖజానాకు నాలుగు వేల కోట్లకు పైగా పన్నుల రూపంలో జమ అయ్యాయి. అక్షరాల రూ.4,067 కోట్లు పన్నుల (జీఎస్టీ రూపేణ) వసూలయి సరికొత్త రికార్డుకు కారణం అయింది తాజా పరిణామం. దీంతో కేంద్రం కూడా జగన్ సర్కారు పెర్ఫార్మెన్స్ పై ఆనందోత్సాహాలు వ్యక్తం చేయడం విశేషం.

## రాజమండ్రిలో తొలి ఎయిర్ బెలూన్ థియేటర్

రాజమండ్రి మే 4, పాత పద్ధతులకు కొత్త హంగులు అద్దితే అది థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఇప్పుడు సినిమా థియేటర్లకు కూడా ఆ కళ వచ్చింది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సినిమా ప్రదర్శనలు ఎక్కువగా టూరింగ్ టాకీస్‌ల్లో నడిచేవి. ఇప్పుడు అదే తరహాలో సినీ ప్రియులను ఆకట్టుకునేందుకు ఆధునిక హంగులతో సరికొత్త థియేటర్లు సిద్ధమయ్యాయి. మల్టీప్లెక్స్ హంగులు కల్పిస్తూ.. ఎక్కడకి కావాలంటే అక్కడికి, ఎప్పుడు కావాలంటే అప్పుడు తరలించగలిగే సినిమా థియేటర్‌ను తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో సిద్ధం చేశారుఇక్కడి జాతీయ రహదారి పక్కనే ఉన్న హాబిటేట్ ఫుడ్‌కోర్టు ప్రాంగణంలో ఈ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో తొలిసారిగా ఈ మొబైల్ థియేటర్‌ను ఢిల్లీకి చెందిన పిక్చర్ డిజిటల్స్ సంస్థ నిర్మిస్తోంది.. అయితే తొలి ప్రదర్శన మాత్రం 29న విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి ఆచార్య చిత్రంతో ప్రారంభించారు గాలిని నింపే బెలూన్ల వంటి షీట్లను అమర్చి ఓ షామియానా (టెంట్) మాదిరి మొబైల్ థియేటర్‌ను తయారు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులను, అగ్ని ప్రమాదాలను తట్టుకునే టెక్నాలజీ వినియోగిస్తున్నారు. 120 సీట్ల సామర్థ్యం ఉంటుంది. బయట నుంచి చూస్తే గాలి నింపుకుని కలర్ ఫుల్‌గా ఉన్న ఓ సెట్టింగ్‌లా ఈ థియేటర్ కనిపిస్తుంది. సులువుగా తరలించేందుకు వీలుగా ఈ థియేటర్ తయారీలో ప్లాస్టిక్, స్పాంజ్‌లను అధికంగా వినియోగిస్తున్నారు. ఓ ట్రక్కులో దీనిని తరలించవచ్చు.

# మారుతున్న రేషన్ కార్డు నిబంధనలు

విజయవాడ, మే 4, రెండేండ్ల క్రితం కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో ఉన్న సమయంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ అందించింది. కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ రేషన్ విధానాన్ని అప్పట్లో అమలు చేసిన సంగతి తెలిసిందే. షనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్-2013 కింద ఈ కార్డులను జారీ చేస్తారు. రేషన్ కార్డులనే ఫుడ్ సెక్యూరిటీ కార్డ్(ఈనీనీట వాజీటవబిఎ అజీతీట) అని కూడా పిలుస్తారు. కానీ.. పలువురు కార్డు దారులు రేషన్ కార్డు పొందేందుకు అనర్హులైనప్పటికీ రేషన్, ఇతర ఉచితాలనుఈ కార్డు ద్వారా పొందుతున్న విషయంపై కేంద్రం దృష్టి సారించింది. అనర్హులకు ఈ సౌకర్యాలు అందకుండా చూసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. అందువల్ల అనర్హులైన వారు తమ రేషన్ కార్డులను తక్షణం సరెండర్ చేయాలని ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఒకవేళ అనర్హులైన కార్డుల యజమానులు తమ రేషన్ కార్డులను సరెండర్ చేయకపోతే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు, నగరప్రాంతాల్లో రూ.2,00,000 లోపు వార్షిక ఆదాయం ఉన్నవారు రేషన్ కార్డులు పొందేందుకు అర్హులు. రూ.3.5 ఎకరాల లోపు పంటపొలాలు, రూ.7.5 ఎకరాల లోపు బీడు భూమి ఉన్నవారు కూడా రేషన్ కార్డు తీసుకోవచ్చు. ఈ తాజా నిబంధనల ప్రకారం.. రూ.10 వేల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారిని మాత్రమే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నకుటుంబాలుగా గుర్తించి కార్డు జారీ చేస్తారు. ఎల్లో రేషన్కార్డు పొందాలంటే.. కుటుంబంలో డాక్టర్, న్యాయవాది, ఆర్కిటెక్, చార్టర్డ్ అకౌంటెంట్ ఉండకూడదు. వార్షికాదాయం రూ.15 వేల వరకు ఉన్న కుటుంబాలు. ప్రొఫెషనల్ టాక్స్, సేల్స్ టాక్స్, ఇన్కమ్ టాక్స్ చెల్లించని కుటుంబాలు. రెసిడెన్షియల్లో ఫోన్, కారు, కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి రెండు హెక్టార్ల మెట్ట, హెక్టార్ మాగాణి, కరువు ప్రాంతాల్లో అర్ధ హెక్టార్ భూమి కూడా లేని వారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తారు. అర్హతలు లేకపోయినా రేషన్ కార్డు పొందినా, ఉపయోగించినా చట్టపరంగా చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అనర్హులు రేషన్ కార్డుల్ని ఉపయోగిస్తున్నట్లైతే ప్రభుత్వానికి సరెండర్ చేయాలి. 100 చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిడివి గల ఇల్లు లేదా ఫ్లాట్, కారు లేదా ట్రాక్టర్, గ్రామంలో రూ.2 లక్షలకంటే ఎక్కువ వార్షికాదాయం, నగరాల్లో రూ.3 లక్షల కంటే ఎక్కువ వార్షికాదాయం గల వారు సంబంధిత తహసీల్దార్కు గానీ, డీఎస్వో ఆఫీసులో గానీ రేషన్ కార్డు సరెండర్ చేయాలి ఆంధ్రప్రదేశ్లో రేషన్ కార్డ్ రూల్స్ చూస్తే అర్బన్ ప్రాంతాల్లో రూ.75,000 లోపు వార్షికాదాయం, గ్రామీణ ప్రాంతాల్లో రూ.60,000 లోపు వార్షికాదాయం ఉన్నవారు రేషన్ కార్డ్ తీసుకోవచ్చు. ఐదు ఎకరాల లోపు భూమి

ఉన్నవారు కూడా రేషన్ కార్డ్ పొందడానికి అర్హులు. 100 చదరపు మీటర్ల ప్లాట్, ఇల్లు, ఫ్లాట్, ఫోర్ వీలర్, కార్, ట్రాక్టర్, రూ.2 లక్షల కన్నా ఎక్కువ వార్షికాదాయం ఉన్నవారికి రేషన్ కార్డ్ ఇవ్వరు. ఒకవేళ వారు రేషన్ కార్డ్ ఉపయోగిస్తున్నట్లైతే తహసీల్దార్ ఆఫీసులో సరెండర్ చేయాలి. డాక్టర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్ లాంటి ప్రొఫెషనల్స్ కూడా తమ దగ్గర రేషన్ కార్డ్ ఉంటే సరెండర్ చేయాలి. ప్రొఫెషనల్ ట్యాక్స్ పేయర్స్, సేల్స్ ట్యాక్స్ పేయర్స్, ఇన్కమ్ ట్యాక్స్ చెల్లిస్తున్నవారు కూడా రేషన్ కార్డ్ సరెండర్ చేయాల్సి ఉంటుంది. గతంలో రేషన్ కార్డ్ తీసుకున్నవారు ఆర్థికంగా స్థిరపడినట్లైతే.. వారు కూడా ఇప్పుడు రేషన్ కార్డును ప్రభుత్వానికి సరెండర్ చేయాల్సిందే.

## వైసీపీ నేత...టీడీపికి జై

కాకినాడ, మే 4, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పెద్దాపురానికి చెందిన కీలక నేత బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 6న ఆయన చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఇటీవల పెద్దాపురం ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామక్రిష్ణా రెడ్డితో కలిసి ఆయన టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. ఆయన పార్టీలో చేరేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు సమాచారం. తొలుత ఈ నెల 3న ఆయన పార్టీలో చేరతారని భావించినా.. 6వ తేదీన తూర్పు గోదావరి పర్యటనలో చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన దివంగత నేత బొడ్డు భాస్కర రామారావు తనయుడే వెంటకరమణ. పెద్దాపురం నియోజకవర్గం నుంచి 1994, 1999లో రెండుసార్లు భాస్కర రామారావు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జిల్లా టీడీపీలో కీలక నేతగా ఎదగడంతో పాటు ఆయన మంచి పేరు సంపాదించుకున్నారు. 2004,2009లో టీడీపీ తరఫున పోటీ చేసినప్పటికీ వైఎస్ హవాలో రామారావు గెలవలేకపోయారు. అనంతరం ఎమ్మెల్సీగా కొనసాగారు. 2014 ఎన్నికలకు ముందు భాస్కర రామారావు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. 2014లో బొడ్డు భాస్కర రామారావు వారసుడిగా వెంకటరమణ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన వెంకటరమణ చౌదరి సినీ నటుడు, టీడీపీ సీనియర్ నేత మురళీమోహన్ చేతిలో ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో ఆయన రెండోస్థానానికి పరిమితమయ్యారు. అప్పటి నుంచి ఆయన వైసీపీలోనే కొనసాగారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సరైన గుర్తింపు లేకపోవడంతో కొద్దిరోజులుగా ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. సొంతగూటికి తిరిగి వచ్చేయాలని భావించిన బొడ్డు వెంకటరమణ టీడీపీ సీనియర్ నేతలతో కలిసి చంద్రబాబుతో భేటీ అయ్యారు. మరోరెండు రోజుల్లో ఆయన టీడీపీ కండువా కప్పుకోనున్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకని కృషి చేయాలి

పెనుగొండ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించ డానికి ప్రతీ విద్యార్థి కృషి చేస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు.వీరితో పాటు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పెనుగొండ ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సంద ర్శించారు. విద్యార్థులను పాఠశాలలో సౌకర్యాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి మీకు అన్ని సక్రమం గా అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. పాఠశా లలో సందర్శించి భోజన వసతులను వంటశాలను సందర్శించి పరిశీలించారు.పాఠశాల నిర్వహణ పరి శుభ్రతపై పాఠశాల ప్రిన్సిపాల్ డి మేరీ ఝాన్సీ రాణి నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గుబ్బల తమ్మయ్య జడ్పిటిసి పోడూరు గోవర్ధన వైయస్సార్ సి పి కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## తిరుగుబాటు మొదలయింది

విశాఖపట్నం ఏపీలో జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు.రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయని, ఏపీ గురించి తెలంగాణ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలేనన్నారు. అన్ని ధరలూ పెంచి ప్రజలపై జగన్ భారం మోపారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్.. బీహార్ను మించిపోయిందని, ఈ ఘనత సీఎం జగన్దేనన్నారు. ఆంధ్రాలో దారుణమైన పరిస్థితులు చూడ్డానికి ఇక్కడికి రావాలని ఏపీ సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నామన్నారు.సీఎం జగన్ను విజయ సాయిరెడ్డి బ్లాక్ మెయిల్ చేసి బెదిరించారు కాబట్టే...ఆయనకు పార్టీలో పెద్ద పదవులు ఇచ్చారని బుద్దా వెంకన్న ఆరోపించారు. మద్యం షాపులు దగ్గర గూగుల్ పే ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.చెత్త పన్ను వేసిన ముఖ్యమంత్రి భారతదేశంలోనే లేరని బుద్దా వెంకన్న అన్నారు.

## గంజి ప్రసాద్ హత్య కేసులో ఆరుగురు ఆరెస్టు

ఏలూరు వైసీపీ నేత గంజి ప్రసాద్ హత్యకు సంబంధించి మొత్తం 12మందిపై కేసు నమోదు చేశామని నిందితుల్లో ఆరుగురిని అరెస్ట్ చేశామని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ శర్మ వెల్లడించారు. గంజి ప్రసాద్ హత్యకు ఆధిపత్య పోయే కారణమని..నిందితులు మూడు రోజులు రెక్కీ నిర్వహించారని.. ఈ కేసులో ప్రధాన నిందితుడు బజారయ్యను ఇప్పటికే అరెస్ట్ చేశామని తెలిపారు. హత్య కోసం సురేష్ అనే వ్యక్తి ఏప్రిల్ 26న కత్తులు సమీకరించాడని బజారయ్య ప్రోద్భలంతోనే ముగ్గురు కలిసి హత్య చేశారని తెలిపారు. గంజి ప్రసాద్ ను హత్య చేయటానికి పక్కా ప్లాన్ తోనే మూడు రోజులు రెక్కి నిర్వహించారని తరువాత అదను చూసి హత్య చేశారని తెలిపారు.గంజి ప్రసాద్ కదలికలను నాగార్జున గమనిస్తుండేవాడని..అలా మిగిలిన ఇద్దరికి ఎప్పటికప్పుడు సమాచారం అందించేవాడని తెలిపారు. గంజి ప్రసాద్ హత్య కేసులో ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్ట్ చేశామని..విచారణ తరువాత మిగిలిన వారిని అరెస్ట్ చేస్తామని తెలిపారు.

# మండుతున్న ఎండలు



ఒంగోలు, మే 4, భానుడి భగభగలు నిప్పుల కొలిమిని తలపించాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండాయి. వేడి తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో 44.5 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా చందర్లపాడు, కంచికచర్లలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అనేక ప్రాంతాల్లో 42 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉమ్మడి వైఎస్సార్ జిల్లా నందలూరు, పెనగలూరు, చిట్వేల్, ప్రకాశం జిల్లా దోర్నాలలో 43.4 డిగ్రీలు, కర్నూలు జిల్లా కల్లూరు, వెల్దుర్తి, నెల్లూరు జిల్లా గూడూరు, తిరుపతి అర్బన్లో 43.1 డిగ్రీలు, కర్నూలు, కృష్ణా జిల్లా తిరువూరు, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం, పుల్లల చెరువు, ముండ్లమూరులో 43 డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లా రాజానగరం, రాజమండ్రి, గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో 42.9 డిగ్రీలు, చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురంలో 42.8, కర్నూలు జిల్లా పాణ్యం, బనగానపల్లె, ప్రకాశం జిల్లా మార్కాపురంలో 42.6, పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, ప్రకాశం జిల్లా తర్లపాడులో 42.5, చిత్తూరు జిల్లా చిత్తూరు, గుడిపలలో 42 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో 670 మండలాలు ఉండగా.. 514 మండలాల్లో సోమవారం బాగా వేడి వాతావరణం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. 152 మండలాల్లో మాత్రం తీవ్రమైన వేడి గాలులు ఉన్నట్లు పేర్కొంది. నెల్లూరు, వైఎస్సార్, తిరుపతి, ప్రకాశం, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని ఎక్కువ మండలాల్లో ఎండ ప్రభావం అధికంగా ఉంది. రాయలసీమ జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో ఎండ వేడి, ఉక్కపోత వాతావరణంలో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. మంగళ, బుధవారాలు కూడా ఇదే తరహా వాతావరణం ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు బంగాళాఖాతంలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. విశాఖ ఏజెన్సీలోనూ అక్కడక్కడా జల్లులు పడ్డాయి.

# కడప జిల్లా కొప్పర్తిలో భారీ టెక్స్ టైల్ పార్క్

### పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్

అమరావతి.పీఎం మిత్ర పార్క్స్ పథకం కింద ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనఢిల్లీలో జరిగిన 'జాతీయ స్థాయి పీఎం మిత్ర పార్క్స్ సదస్సు'లో టెక్స్ టైల్ పార్కు ప్రతిపాదనపై ఎండీ సుబ్రమణ్యం జవ్వాది ప్రజంటేషన్అమరావతి, మే, 05 : వైఎస్సార్ కడప జిల్లా కొప్పర్తిలో భారీ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పీఎం మిత్ర పార్క్స్ పథకం కింద 1186 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ పార్కును స్థాపించే ప్రతిపాదనను కేంద్రం ముందుంచినట్లు పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ వెల్లడించారు.విశాఖపట్నం చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్(వీసీఐసీ)లోని కొప్పర్తి నోడ్ పరిధిలో లేదా వైఎస్ఆర్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్(జేఎంఐహెచ్) లో గానీ భారీ టెక్స్టైల్ పార్కును ఏర్పాటుచేయాల్సిందిగా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో కొప్పర్తి కేంద్రంగా పారిశ్రామిక అవసరాలకు కావాలసిన సదుపాయాలను కూడా ప్రభుత్వం ముందస్తుగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. కరోనా సమయంలో దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా టెక్స్ టైల్ యూనిట్లకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందజేసి అండగా నిలబడిన విషయాన్ని కరికాల ఈ సందర్భంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పారిశ్రామిక విధానం 2020-2023లో వైఎస్ఆర్ కడప జిల్లా కొప్పర్తికి సంబంధించిన ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీ గురించి కూడా ఆయన వివరించారు. వస్త్ర పరిశ్రమకు కీలకమైన పత్తి ఉత్పత్తిలో ఏపీ దేశంలో 7వ స్థానంలో ఉందన్నారు. సిల్క్ ఉత్పత్తిలో 2వ స్థానమన్నారు. రెడిమేడ్ సహా పలు అత్యాధునిక వస్త్రాలు, చేనేత వస్త్ర ఉత్పత్తులకు ఏపీది కీలక పాత్ర అన్నారు. చిత్తూరు, వైఎస్ఆర్ కడప, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలు వస్త్ర పరిశ్రమకు సంబంధించి నెలవుగా కరికాల అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకంగా నిలిపే చేనేత , హస్తకళల శిక్షణ కేంద్రం అనంతపురంలో కొలువై ఉందన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ నెల్లూరులో ఉందని స్పష్టం చేశారు. నూలు ఉత్పత్తిలోనూ ఏపీ అగ్రపథంలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏపీలో టెక్స్ టైల్ క్లస్టర్లు ఉన్నాయని విశాఖపట్నంలోని బ్రాండిక్స్ అపరెల్ సిటీ (బీఏసీ), రెడీమేడ్ గార్మెంట్స్ , టెక్నికల్ టెక్స్ టైల్స్, గుంటూరులోని టెక్స్ టైల్ పార్కు, ప్రకాశంలో వీవింగ్ ప్రాసెసింగ్ కేంద్రాలు, అనంతపురంలో రెడీమేడ్ గార్మెంట్స్ సహా హిందూపూర్ వ్యాపార్ అపరెల్ పార్క్ లిమిటెడ్, నెల్లూరులో తారకేశ్వర టెక్స్ టైల్ పార్కు ఎంఎఎస్ ఫాబ్రిక్ పార్క్, చిత్తూరులో వీవింగ్ రెడీమేడ్ గార్మెంట్స్ , ప్రాసెసింగ్ , రెడీమేడ్ గార్మెంట్స్ వంటి వాటికి ఏపీ చిరునామాగా ఉందన్నారు. ఇన్ని సదుపాయాలు, సకల వసతులు ఉన్న ఏపీలో భారీ టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు ప్రాంతాలు రైలు, రోడ్డు, ఎయిర్ పోర్టు, పోర్టుల కనెక్టివిటీకి అనుసంధానమై టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు సానుకూలంగా ఉంటుందని ఏపీఐఐసీ ఎండీ సుబ్రమణ్యం జవ్వాది ఢిల్లీ సదస్సులో ప్రజంటేషన్ ఇచ్చారు. ఇప్పటికే జగనన్న మెగా ఇండస్ట్రియల్ పరిధిలోని జమల్ పల్లిలో 400 కిలో వాట్ల విద్యుత్ గ్రిడ్ ను ఏర్పాటు చేశామని, 132 కిలో వాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉపకేంద్రాన్ని కూడా నెలకొల్పినట్లు మౌలిక సదుపాయాల గురించి స్పష్టం చేశారు. బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి 46 ఎంఎల్డీ సామర్థ్యం గల నీటిని కూడా కేటాయించినట్లు ఎండీ పేర్కొన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, 13 కిలో మీటర్ల పైన రవాణా మార్గాన్ని అనుసంధానం, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ తో సహా అత్యాధునిక సదుపాయాలకు నెలవన్నారు. ఈ టెక్స్ టైల్ పార్క్ వస్తే పొరుగు జిల్లాలైన కడప, కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోని నైపుణ్యం కలిగిన యువకులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఏపీ ప్రభుత్వ నివేదికను అందజేశారు. స్వర్గీయ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి గతంలో ఢిల్లీలో పర్యటించినపుడు ఆత్మనిర్భర్ భారత్లో భాగంగా కేంద్రం దేశవ్యాప్తంగా ఏర్పాటుచేయ తలపెట్టిన ఏడు టెక్స్టైల్ పార్కుల్లో ఒకటి కొప్పర్తిలో చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎండీ సుబ్రమణ్యం గుర్తు చేసుకున్నారు. ఏపీకి త్వరలోనే రానున్న కేంద్ర ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ లోని వైఎస్సార్ కడప జిల్లాలో కేంద్ర ప్రతినిధుల బృందం పర్యటించనుంది. పీఎం మిత్ర పార్క్స్ పథకానికి సంబంధించి కొప్పర్తిలో ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు గల అవకాశాలను ఆ బృందం పరిశీలించనుంది. మే 6వ తేదీ శుక్రవారం కేంద్ర టెక్స్ టైల్ శాఖ డైరెక్టర్ హెచ్.ఎస్ నంద, డిప్యూటీ సెక్రటరీ పూర్ణేందు కాంత్, టెక్స్ టైల్ కమిషనర్ కార్యాలయ ప్రతినిధితో కూడిన త్రిసభ్య బృందం ఢిల్లీ నుంచి రానున్నట్లు సమాచారం.

## భారతీయ భీమ్సేన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎర్రమల రాములు

బీదర్ మే 4 భారతీయ భీమసేన 54వ ఆవిర్భావ సభ కర్ణాటక రాష్ట్రంలోని బీదర్లో జరిగిది. ఈ సభలో భారతీయ భీమ్సేన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎర్రమల రాములు జాతీయ అధ్యక్షుడు సీతారాం భీమ్సేన్ జాతీయ అధ్యక్షుడు ఎర్రమల రాముని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తు ప్రకటించారు. ఈ సభ కు 8 రాష్ట్రాల ప్రతినిధులు హాజరైనారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు సీతారాం భీమ్సేన్ మాట్లాడుతూఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ వర్గాలు భారత్ భీమ్ సేన లో సైనికులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశం భారత్ నివాసి వారసత్వం అని ఈ దేశంలో ఏ ఒక్కటి దయాదాక్షిణ్యాలపై బ్రతకడం లేదని కులాలు మతాలు కేవలం కల్పితం

అని చాతుర్వర్ణ వ్యవస్థ బ్రాహ్మణ క్షత్రియ వైశ్య వర్గాలు మూల నివాస ఓడించి కుట్రలతో కుతంత్రాలతో మూడు వేల ఐదు వందల సంవత్సరాలుగా ఈ దేశాన్ని పదివేల చట్టాలను 10000 కులాలుగా ఏర్పాటు చేసి ఇ వృత్తి లేకుండా శ్రమ పడకుండా కేవలం మంత్రాలు తంత్రాలు పేరుతో ప్రజల సొమ్మును దోచుకుని రాబందులకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ దేశ పాలనలో 90 శాతం కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అధికారంలోకి రావడానికి రాజకీయ చైతన్యం ముందుకు రావాలని అప్పుడు మాత్రమే జాతీయ నాయకుల ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చిన వారమవుతామన్నారు.

## భీమడోలు పోలీసు స్టేషన్ అనుమానితుడి మృతి

ఏలూరు ఏలూరు జిల్లా భీమడోలు పోలీసు స్టేషన్ లో నిందితుడు మృతి చెందాడు. చోరీ కేసులో మూడు రోజుల క్రితం అప్పారావు అనే వ్యక్తి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సూరప్పగూడెంకు చెందిన అప్పారావు స్టేషన్ లో అనుమానాస్పద మృతి చెందాడు. పోలీసులు అతను బాత్రూమ్ లో ఉరివేసుకున్నాడని అంటున్నారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 10వ తరగతి లెక్కల పరీక్షల మాల్ ప్రాక్టీస్ కేసులో 9 మందిపై కేసు నమోదు

కైకలూరు ఆంధ్ర ప్రదేశ్ పదవ తరగతి పరీక్ష లు 2022 లో భాగముగా సోమవారం జరిగిన లెక్కల పరీక్ష మాల్ ప్రాక్టీసు కేస్ లో 9 మంది పై కేస్ నమోదు చేసినట్లు కైకలూరు సి ఐ వి. వి. ఎల్. నాయుడు మంగళవారం తెలిపారు. మండవల్లి హై స్కూల్ నందు మాల్ ప్రాక్టీసు జరిగినట్లు మండవల్లి హై స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ గుడివాడ గోపాల కృష్ణ ఇచ్చిన పిర్యాదు మేరకు కానుకొల్లు హై స్కూల్ ఉపాధ్యాయడు బేతాళ అబ్రహం రత్న కుమార్ ను అదుపులోనికి తీసుకుని విచారించగా మండవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు మేడేపల్లి జాన్ విల్సన్, అప్పికట్ల సతీష్, భట్రాజు శేషారావు, ఇంటి రమేష్, పరిక్షాహల్ లోని కొనికి చక్రవర్తి, అనే ఉపాధ్యాయుడు పై కేస్ నమోదయిందన్నారు. వీరితో పాటు అటెండర్ బార్య, ఆశవర్కర్ నందికోళ్ల శ్రుతి ల పై కేస్ నమొదు చేసి కైకలూరు సి. ఐ. దర్యాప్తు చేస్తున్నారు. అయితే, నిందితులను మీడియా ముందు హాజరు పరుస్తానన్న పోలీసులు వారిని రాత్రికి రాత్రే రిమాండ్ కు తరలించారు.

## వైఎస్సార్ విగ్రహం ధ్వంసం

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామంలో వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహం ధ్వంసం కావడంకలకలం రేపింది. గోపాలపురానికి చెందిన వ్యక్తి విగ్రహాన్ని తొలగించి రోడ్డుపై ఈడ్చుకెళ్లిన వీడియోలు వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న పార్వతీపురం వైసీపీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మతి స్థిమితం సరిగా లేకపోవడంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. సదరు వ్యక్తి జనసేనకు సపోర్ట్ చేస్తూ, టీడీపీ, బీజేపీ, వైసీపీ ని దూషించాడు.

## ఘనంగా ఆలయ శంకుస్థాపన

కాకినాడ కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగి గ్రామ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నేడు 75 లక్షల దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులతో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, శ్రీ విద్య దంపతులు. ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని., స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. భూమి పూజ చేసి., శంకుస్థాపన చేశారు. అనంతరం వచ్చిన అతిథులను., ఆలయ కమిటీ సభ్యులు భారీ గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు , వంగా గీత మాట్లాడుతూ వేళంగి గ్రామ ప్రజల కోరిక మేరకు వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని, అలాగే వేళంగి గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు యాళ్ల సుబ్బారావు. ఎంపీ పెంకే శ్రీ లక్ష్మీ సత్తిబాబు , గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్. సానా శ్రీనివాస్ దంపతులు . జీలకర్ర దుర్గారావు. మాజీ సర్పంచ్ ముత్యాల శీను బాబు. మెర్ల వీరయ్య చౌదరి , మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతా ఈశ్వరరావు అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్లు ,ఎంపిటిసిలు పాల్గొన్నారు

## పరిటాల శ్రీరాంను అడ్డుకున్న పోలీసులు

అనంతపురంరాప్తాడు మండలం బొమ్మేపర్తి వద్ద టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. బొమ్మేపర్తి గ్రామానికి వెళుతున్న పరిటాల శ్రీరామ్ కు పోలీసులు అడగడుగునా అడ్డంకులు సృష్టించారు. గ్రామాల్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డు పడ్డారు. బొమ్మేపర్తి గరామలో గ్రామంలో వైసిపి నాయకుడు చిట్టి బాల తిరుపతిరెడ్డి గృహప్రవేశానికి పరిటాల శ్రీరామ్ వచ్చారు. అయితే పరిటాల శ్రీరామ్ పర్యటనకు పర్మిషన్ లేదంటూ పోలీసులు బొమ్మేపర్తి ముఖద్వారం వద్దే అడ్డుకున్నారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు చిట్టి బాల తిరుపతిరెడ్డి అనుచరులు టీడీపీ తీర్థం పుచుకుంటున్నారు. దీనితోఎక్కువ సంఖ్యలో వాహనాలు వెళ్లకూడదని పోలీసుల కొత్త నిబంధనతో అడ్డుకున్నారు. జాతరకు కూడా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలా అంటూ పోలీసులను శ్రీరామ్ సూటి ప్రశ్న వేశారు. చివరకు పరిటాల శ్రీరామ్ వాహణంతో పాటు మరో మూడు వాహనాలకు గ్రామంలోకి పోలీసులు అనుమతి ఇచ్చారు. శ్రీరాంకు బొమ్మేపర్తి గ్రామవాసులు ఘనస్వాగతం పలికారు. పరిటాల శ్రీరామ్ కు పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

## ఇంటర్ పరీక్షలకు అంతా సిద్ధం

శ్రీకాకుళం ఈనెల 6 నుంచి 24 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీకాకుళం జిల్లా ఆర్ఐవో తవిటినాయుడు తెలిపారు. పరీక్ష 9 గంటలకు ప్రారంభమవుతుందని, విద్యార్థులు 8.30 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. జంబ్లింగ్ విధానంలో 78 కేంద్రాలను, తొగరాం కళాశాలను సెల్ఫ్ సెంటర్గా కేటాయించారు. మిగిలిన 19 కేంద్రాల్లో మూడు నాలుగు కళాశాలలకు ఒకే కేంద్రంగా కేటాయించినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాటిని జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయి కార్యాలయానికీ అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. 4 ఫ్లైయింగ్, 5 సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు చేస్తారన్నారు. విద్యార్థులు చూచిరాతలకు పాల్పడకుండా ప్రతి కేంద్రం వద్ద పర్యవేక్షణాధికారులను నియమించనున్నట్లు తెలిపారు. కొవిడ్ నిబంధనల అమల్లో ఉంటాయని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మాస్క్ ధరించి రావాలన్నారు. కేంద్రాల వద్ద వైద్యసిబ్బందిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు.

# ఎగువ అహోబిలం లో ముగిసిన అష్టభందన మహా సంప్రోక్షణ

నంద్యాల :- నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్న అహోబిలం మహా సంప్రోక్షణ కార్యక్రమాలు బుధవారం నాటితో ముగియనున్నాయి. ప్రముఖ వైష్ణవ క్షేత్ర మైన ఎగువ అహోబిలం లో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో 30-4-2022 వతేదిన చైత్ర బహుళ అమావాస్య నుండి 4-5-2022, వతేదిన వైశాఖ శుద్ధ చతుర్దశి వరకు జరిగాయి. వేద పండితులు పవిత్ర భవనాశి జలాలను తెచ్చి కలసాలలో పోసి యాగ శాలలో ఆవాహనం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమాలన్ని అహోబిలం మఠం 46 వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోపం రంగనాథ యతీ నీద్ర మహదేశికన్ పర్యవేక్షణ లో జరిగినవి. అహోబిలం మఠం ప్రతినిధి సంపత్ ఆలయ ప్రదాన అర్చకులు వేణుగోపాలా చార్యులు. దేవస్థానం ఈవో రామకృష్ణ ల సమక్షంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి రోజు అన్నదానం కు సరిపడు కూరగాయలను నంద్యాల మార్కెట్ కమిటీ సభ్యులు ప్రసాద్ ఉచితంగా పంపించారని ఈఓ రామకృష్ణ తెలిపారు. ప్రసాద్ దైవభక్తి తో ప్రతి రోజూ స్వామి వారి దర్శనానికి వెల్లుతుంటారు. .



## రావుల్ గాంది పై విమర్శలు చేస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్

నంద్యాల భారతదేశంలో గత ఎనిమిది సంవత్సరాల చరిత్రలో చిన్నచిన్న ఆడపిల్లలపై మరియు మహిళలపై అత్యాచారాలు చేసి జైలుకు వెళ్లిన ఘన చరిత్ర బిజెపి వారికి ఉందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ ఆరోపణలు చేసారు. బుధవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఒక పెళ్లి వివాహానికి వెళ్లడం తప్పా అని బిజెపి వాళ్ళ పై ఘాటుగా విమర్శించారు. భారతదేశంలో ఉన్న సమస్యలపై ప్రజల దృష్టిని మళ్ళించడానికి చేస్తున్న కుట్రలో ఒక భాగమని వారు కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చిన్న చిన్న విషయాల పై సచ్చి లమైన నాయకుల పై బురద జల్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశం అభివృద్ధి కోసం పాటుపడాలని కేంద్ర ప్రభుత్వానికి హీతబోథ పలికారు. అంతేగాని ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారి పై విమర్శలు చేస్తే సహించబోమని వారు హెచ్చరించారు.



# 9 వతేదిన జరిగే ధర్నా కు వాల్ పోస్టర్లు విడుదల సీపీఐ నాయకులు



నంద్యాల :- నంద్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నాడు సీపీఐ నాయకులు ఓ ప్రకటనలో మాట్లాడుతూ అధిక ధరలకు నిరసనగా మే 9న రాష్ట్ర సచివాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. ఏఐటియుసి కార్యదర్శి డి. శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఏ. సుబ్బరాయుడు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి జి.సోమన్న. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉ పాధ్యక్షుడు ఏ.సురేష్. ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తుల దారుల సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులుడి.సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్. సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్. ఖలీల్. సిపిఐ నాయకులుకె.పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశంలో. రాష్ట్రంలో నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రించాలని, వంటగ్యాస్, నూనె. నిత్యావసరాలు ,విద్యుత్ చార్జీలను తగ్గించాలని గత నెలలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో నిరసనలు, సచివాలయాల వద్దధర్నా కార్యక్రమాలు నిర్వహించినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఈ క్రమంలోనే పెంచిన ఛార్జీలు, పన్నులు , నిత్యవసరాల ధరలు తగ్గించాలన్న డిమాండ్‌తో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క ప్రజలు కరోనాతో పోరాడుతుంటే, ప్రభుత్వాలు ప్రజలపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసరాల ధరల పేరుతో మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వీటిని ఏ మాత్రం నియంత్రించడం లేదన్నారు. కార్పొరేట్లు, బడా కంపెనీలు వారికి ఇష్టం వచ్చినట్లు ధరలు పెంచుకునేందుకు అనుమతులిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ముఖ్యమంత్రి జగన్ అధికారం కోసం మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలతో పాటు అన్నిరకాల వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారన్నారు. కూలిపని చేసుకునే సామాన్య ప్రజలు సంపాదించుకున్న నగదు నిత్యావసర వస్తువులకు మాత్రమే సరిపోతుంది. ఈ పరిస్థితుల్లో సామాన్య ప్రజల జీవనం అతలాకుతలంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఐదు రాష్ట్రాల ఎన్నికల వరకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకుండా ప్రస్తుతం నిత్యం వాటి ధరలను పెంచుకుంటూ పోతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం అన్నిరకాల వస్తువుల రవాణా చార్జీలపై పడి వాటి ధరలు కూడా అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతున్నాయని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించాలని లేనిపక్షంలో రాబోయే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## గుర్తించిన భూములకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహాకారం తీసుకుని ధర నిర్ధారించండి

### జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్

నంద్యాల :- జిల్లాలో జగనన్న స్మార్ట్ టౌన్ హౌసింగ్ స్కీమ్ కింద మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ (యమ్ ఐ జి )ప్లాట్లకు సంబంధించి భూసేకరణ వేగవంతంగా పూర్తిచేసి ఈ నెల 6వ తేదీలోగా పూర్తి చేసి ప్రగతి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తాసీల్ధార్లను ఆదేశించారు. బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ చాంబర్లో జగనన్న స్మార్ట్ టౌన్ హౌసింగ్ యమ్ ఐ జి . ప్లాట్లకు సంబంధించి స్థల సేకరణ గుర్తింపుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ ఎం. దాసు, సంబంధిత పురపాలక కమిషనర్లు, తాసీల్ధార్లు తదితరులు పాల్గొన్నారు. నంద్యాల,డోన్, ఆళ్లగడ్డ, నందికొట్కూర్, బేతంచర్ల, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత మండల తాసిల్దార్ లను ఆదేశించారు. ఇప్పటివరకు గుర్తించిన భూములను స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని సంబంధిత రైతులతో మాట్లాడి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూసేకరణ జరిపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో డిమాండ్ మేరకు నంద్యాల పట్టణంలో 107 ఎకరాలు, డోన్ లో 115 ఎకారాలు, ఆళ్లగడ్డలో 50 ఎకరాలు, నందికొట్కూర్ లో 47ఎకరాలు, , బేతంచర్లలో 8ఎకరాలు, ఆత్మకూరులో 58 ఎకరాలు అవసరమవుతాయని ఇందుకు సంబంధించి వేగంగా భూసేకరణ జరిపేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి తాత్కాలిక నిలుపుదల

ఆత్మకూరు... ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వెంకట్రావుపల్లి గ్రామ సమీపంలో ఓ కంపెనీకి చెందిన బొగ్గు,ఇనుము మరొక లోహంతో కలిపి వస్తువుల తయారీ కర్మాగారాన్ని స్థాపించే ప్రయత్నాలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలుస్తుంది. ఇక్కడ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకుంటూ ఇటీవల గ్రామ వార్డు కౌన్సిలర్ శివ కోటరెడ్డి గ్రామస్తులతో కలిసి రెండు రోజులు ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. వెంకట్రావుపల్లి వార్డు కౌన్సిలర్ శివకోటరెడ్డి గ్రామస్తులతో కలిసి నెల్లూరులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని కలిసి తమ గ్రామం వద్ద ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల కలుగుతున్న ఇబ్బందులను వివరించగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను గ్రామంలో విచారించి గ్రామస్తుల ఒప్పందం మేరకు చేపట్టాలంటూ అప్పటి వరకు ఆ ఫ్యాక్టరీ నిర్మాణం పనులను నిలుపుదల చేయాలంటూ జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా కోరినట్లు సమాచారం. ఇటీవల గ్రామస్తులు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఆత్మకూరు తహసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్ వారికి కూడా రైతు పత్రం సమర్పించారు. గ్రామస్థులతో కలిసి మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారిని కూడా కలిసి అర్జీలను సమర్పించారు. దీంతో మంత్రి గారు ఈ ఫ్యాక్టరీ గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక తయారు చేయించి ప్రజలకు గల అనుమానాలను తొలగించిన తర్వాతే ఫ్యాక్టరీ నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారని వార్డు కౌన్సిలర్ శివ కోట రెడ్డి తెలియపరిచారు. ఇంతటితో సదరు ఫ్యాక్టరీ నిర్మాణం పనులకు ప్రస్తుతానికి తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు సమాచారం.



## కరెంటు కష్టాల పై స్పందన

ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు కష్టాలపై ఏ బి ఎస్ ఆంధ్రజ్యోతి కథనాలకు ఉన్నతాధికారులు స్పందించారు మంగళవారం ఆసుపత్రిని రాంజీ నాయక్ పరిశీలించారు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కి గల కారణాలపై ఆరా తీశారు ఆస్పత్రిలో వైరింగ్ ఫీజులను క్షణం గా పరిశీలించారు ఈ సందర్భంలో కూడా ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది దీంతో అధికారులతో వాగ్దానానికి దిగారు డి సి హెచ్ కలుగజేసుకుని కరెంటు సమస్య రాకుండా తగినంత జాగ్రత్తలు తీసుకుంటామని ఆందోళన మహిళలు శాంతించారు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వెంటనే ట్రాన్స్కో పట్టణ ఏ ఈ ఈ సతీష్ కుమార్ ను ఆస్పత్రికి పిలిపించి సమస్యను పరిష్కరించారు

# క్రేజీ యాంకర్లని తొక్కేస్తున్న డైరెక్టర్లు



ఈ మధ్య రాజమౌళి పుణ్యమా అని సినిమాల ప్రచార శైలిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కోట్లు పెట్టి తీసిన సినిమాలని ప్రేక్షకులకు చేరవేయాలంటే ముందు వెరైటీ ప్రచారంతో వారి దృష్టిని గ్రాబ్ చేయగలగాలి. అప్పుడే సినిమా గురించి సగటు ప్రేక్షకుడు ఆలోచించడం మొదలుపెడతాడు. ఇంటర్వ్యూల దగ్గరి నుంచి సినిమాకు సంబంధించిన ప్రతీ ప్రమోషనల్ ఈవెంట్ ని ఇన్నోవేటివ్ థాంట్ తో డిజైన్ చేయాలి. అలా చేసిన సినిమానే ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అవుతోంది.ఇప్పుడు కొత్తగా దర్శకులు సినిమా ప్రమోషనల్ బాధ్యతల్ని భుజానికెత్తుకుంటున్నారు. ఇటీవల రాజమౌళి డైరెక్ట్ చేసిన 'ట్రిపుల్ ఆర్' చిత్ర ప్రచార కార్యక్రమాలని రాజమౌళి ప్రత్యక్షంగా డిజైన్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ విశేషం ఏంటంటే స్టార్ డైరెక్టర్ సినిమాకు మరో స్టార్ డైరెక్టర్ యాంకర్ అవతారం ఎత్తడం ఆసక్తికరంగా మారింది. ఒక సినిమా రిలీజ్ అవుతోందంటే దానికి క్రేజీ యాంకర్లు చేసే హడావిడీ అంతా ఇంతా కాదు.అయితే ఇప్పుడు ట్రెండు మారింది. డైరెక్టర్లే యాంకర్లుగా సరికొత్త అవతారం ఎత్తేస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'రాధేశ్యామ్' చిత్రానికి హీరో నవీన్ పొలిశెట్టి యాంకర్ గా మారిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచే యాంకర్ లకు చెక్ పెట్టడం మొదలు పెట్టారు. ఆ తరువాత సినిమా రిలీజ్ టైమ్ లో ప్రభాస్ ని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యాంకర్ అవతారం ఎత్తి ప్రభాస్ ని ఇంటర్వ్యూ చేయడం ఆకట్టుకుంది.ఈ ఫార్ములా సక్సెస్ కావడంతో రామ్ చరణ్ ఎన్టీఆర్ లతో జక్కన్న తెరకెక్కించిన 'ట్రిపుల్ ఆర్' కి కూడా ఇదే ఫార్ములాని ఉపయోగించారు. ఈ సినిమా రిలీజ్ సమయంలో దర్శకుడు అనిల్ రావిపైడి రాజమౌళి రామ్ చరణ్ ఎన్టీఆర్ లని ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా చిత్రీకరించిన వీడియో నెట్టింట సందడి చేసింది. అంతకు ముందు సందీప్ రెడ్డి వంగ స్టార్ డైరెక్టర్ రాజమౌళిని సోలోగా ఇంటర్వ్యూ చేశాడు. ఇది చాలా హైలైట్ అయింది. ఈ ఇంటర్వ్యూలో ట్రిపుల్ ఆర్ కు సంబంధించిన చాలా ఆసక్తికర విషయాలు బయటికి వచ్చి సినిమాపై అంచనాలు మరింత పెరిగేలా చేశాయి.ఇటీవల ఇదే పంథాని అనుసరిస్తూ యాంకర్ గా స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ రంగంలోకి దిగారు. చిరంజీవి రామ్ చరణ్ కలిసి నటించిన చిత్రం 'ఆచార్య'. కొరటాల శివ తెరకెక్కించిన ఈ మూవీ ఇటీవల ఏప్రిల్ 29న అత్యంత భారీ స్థాయిలో విడుదలైంది. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా చిరంజీవి రామ్ చరణ్ కొరటాల శివలను దర్శకుడు హరీష్ శంకర్ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. ఇది బాగా హైలైట్ అయింది. ఆ తరువాత మెగాస్టార్ చిరంజీవిని యంగ్ డైరెక్టర్స్ ఇంటర్వ్యూ చేసిన విషయం తెలిసిందే. ఈ ఫార్ములా సరికొత్తగా వుండటంతో భవిష్యత్తులోనూ స్టార్ డైరెక్టర్ లు మరో స్టార్ డైరెక్టర్ సినిమాని ప్రమోట్ చేయడానికి యాంకర్ లు మారడం ఖాయంగా కనిపిస్తోంది. ఇది క్రేజీ యాంకర్లకు షాకే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు.

# నాకంత టైమ్ లేదు.. ప్రేమపై కృతి శెట్టి బిగ్ స్టేట్మెంట్!

టాలీవుడ్ లోకి ప్రతి ఏడాది ఎంతో మంది కొత్త హీరోయిన్లు వస్తుంటారు. కానీ కొందరు మాత్రం ప్రేక్షకులను ఇట్టే ఎట్రాక్ట్ చేసి బోలెడంత క్రేజ్ ను కూడబెట్టుకుంటారు. ఈ లిస్ట్ లో కృతి శెట్టి ఒకరు. ముంబైలో పుట్టి పెరిగిన ఈ అందాల భామ.. ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో యువ సెన్సేషన్ గా మారింది. 'సూపర్ 30' అనే హిందీ మూవీతో సినీ కెరీర్ స్టార్ట్ చేసిన కృతి శెట్టి.. హీరోయిన్ గా చేసిన తొలి చిత్రం 'ఉప్పెన'. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది.ఉప్పెన సక్సెస్ జోష్ నుంచి కృతి శెట్టి బయట పడకముందే.. 'శ్యామ్ సింగరాయ్' 'బంగార్రాజు' రూపంలో మరో రెండు సూపర్ హిట్స్ ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో లక్కీ హీరోయిన్ గా ముద్ర వేయించుకున్న కృతి శెట్టికి.. ప్రస్తుతం ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. యంగ్ హీరోలకే కాదు స్టార్ హీరోలకు సైతం కృతి శెట్టి బెస్ట్ ఆప్షన్ గా మారుతుంది. అయితే ఈ బ్యూటీ కెరీర్ పరంగానే కాదు.. సోషల్ మీడియాలోనూ దూసుకుపోతోంది.అదిరిపోయే ఫోటో షూట్లతో పాటు తరచూ చిట్ చాట్ సెషన్స్ నిర్వహిస్తూ భారీగా ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తాజాగా కూడా కృతి శెట్టి తన అభిమానులతో ముచ్చట్లు పెట్టింది. ఈ సందర్భంగా ఆమె ప్రేమపై బిగ్ స్టేట్మెంట్ ఇచ్చింది. కృతి శెట్టి మాట్లాడుతూ.. 'ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టాను. నేను కోరుకున్న విధంగా అవకాశాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లతో చాలా బిజీగా గడుపుతున్నా.ప్రేమ గురించి ఆలోచించేంత సమయం నాకు లేదు. కమర్షియల్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక సినిమాల్లో నటించాలనుంది. నా పూర్తి ఫోకస్ కెరీర్ పైనే ఉంది. మరికొన్నేళ్ల పాటు కూడా కెరీర్ మీదనే దృష్టి పెడతా.' అంటూ చెప్పుకొచ్చింది. మొత్తానికి ప్రేమ పెళ్లి వంటివి ఇప్పట్లో తన లైఫ్ లో లేవని కృతి శెట్టి పరోక్షంగా చెప్పకనే చెప్పేసింది.కాగా ఈ యంగ్ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే.. సుధీర్ బాబుతో 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' నితిన్ సరసన 'మాచర్ల నియోజవర్గం' చిత్రాలు చేస్తోంది. అలాగే టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికి జోడీగా 'ది వారియర్' మూవీలో నటించింది. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా జూలై 14న తెలుగు తమిళ్ భాషల్లో విడుదల కానుంది. మరోవైపు కోలీవుడ్ స్టార్ సూర్య సరసన బాల దర్శకత్వంలో ఓ సినిమా చేసేందుకు సైన్ చేసింది. ఇది కృతి శెట్టికి తొలి తమిళ చిత్రం కావడం విశేషం.



# 'ఆచార్య' బయ్యర్లకు సెటిల్మెంట్ తప్పదా?

ఓవైపు మెగాస్టార్ చిరంజీవి.. ఇంకోవైపు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్.. మరోవైపేమో కొరటాల శివ.. ఇలాంటి క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన 'ఆచార్య' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టిస్తుందని అనుకున్నారు. కానీ అంచనాలకు చాలా దూరంలో నిలిచిపోయిన ఈ చిత్రం దారుణ ఫలితాన్ని చవిచూస్తోంది. అసలు రిలీజ్ ముంగిటే ఆశించిన స్థాయిలో బజ్ లేకపోవడం పెద్ద షాక్ అంటే.. సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకోవడం వీకెండ్లో కూడా సరైన వసూళ్లు రాబట్టలేకపోవడం ఇంకా పెద్ద షాక్. 'ఆచార్య' థియేట్రికల్ హక్కులు ఏకంగా రూ.140 కోట్లు పలికితే.. ఇందులో సగం కూడా వెనక్కి వచ్చే అవకాశం కనిపించడం లేదు.తొలి రోజు రూ.30 కోట్ల షేర్తో ఓకే అనిపించినా.. శని ఆదివారాల్లో వసూళ్లు కనీస స్థాయిలోనే ఉన్నాయి. ఇంకా ఈ చిత్రం రూ.50 కోట్ల షేర్ మార్కును కూడా అందుకున్న సూచనలు కనిపించడం లేదు. వీకెండ్లోనే సత్తా చాటలేకపోయిన సినిమా.. వీక్ డేస్లో స్ట్రాంగ్గా నిలబడుతుందని ఎలా ఆశిస్తాం? ఇక బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రం నుంచి అద్భుతాలేమీ ఆశించే పరిస్థితి కనిపించడం లేదు.'ఆచార్య'ను రికార్డు రేట్లకు కొన్న బయ్యర్లు నిలువునా మునిగినట్లే కనిపిస్తోంది పరిస్థితి. రికవరీ 40 శాతానికి మించే అవకాశాలు లేనట్లే. రిలీజ్ ముంగిట బజ్ లేకపోయినా.. చిరు-చరణ్-కొరటాల కాంబినేషన్ చూసి ముందే జరిగిన అగ్రిమెంట్ల ప్రకారం సినిమాను కొన్న బయ్యర్లకు ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితి నెలకొంది.స్వల్ప నష్టాలైతే నిర్మాతలు తప్పించుకోవచ్చు కానీ.. ఈ స్థాయిలో నష్టపోయిన బయ్యర్లను ఆదుకోకుంటే కష్టం. చిరు చరణ్ కొరటాల సైతం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోక తప్పదు. వారి నుంచి కూడా త్యాగాలు అవసరం పడొచ్చు. తాము ముగ్గురం ఇంకా రెమ్యూనరేషన్లే తీసుకోలేదని కొరటాల రిలీజ్ ముంగిట చెప్పడం గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు పారితోషకాల్లో చాలా వరకు కోత పడొచ్చు.నిర్మాతలతో కలిసి బయ్యర్లకు సెటిల్ చేయాల్సిన బాధ్యత చిరు మీద ఉంది. అనధికారిక ఇండస్ట్రీ పెద్దగా ఉంటూ పరిశ్రమ సమస్యల్ని పరిష్కరిస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్న చిరంజీవి.. తన సినిమా వల్ల నష్టపోయిన బయ్యర్లను వదిలేయలేడు. కొంత మేర నష్టాలు భర్తీ చేయడం మ్యాట్నీ బేనర్లోనే ఇంకో సినిమా చేసి బయ్యర్లను ఆదుకోవడం లాంటివి చేయక తప్పదు. 'ఆచార్య' టీం ఈ దిశగానే ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.




## ఐపీఎల్ అభిమానులకు గుడ్?న్యూస్ చెప్పిన బీసీసీఐ..!



ఐపీఎల్-2022 ప్లే ఆఫ్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను మంగళవారం బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మే 24న క్వాలిఫయర్?1 మ్యాచ్... మే 25న కోల్‌కతాలోనే ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఒక రోజు విరామం తర్వాత మే 27న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో క్వాలిఫయర్?2 మ్యాచ్... మే 29న ఫైనల్ నిర్వహిస్తారు.మరోవైపు ప్లే ఆఫ్ దశ మ్యాచ్‌లకు 100 శాతం మంది ప్రేక్షకులకు అనుమతి ఇవ్వనున్నామని బీసీసీఐ తెలిపింది. ఇక ఐపీఎల్ సీజన్ 15వ ఆసక్తికరంగా సాగుతోంది. ఐపీఎల్‌లో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ అదరగొడుతున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి, రెండు స్థానాల్లో గుజరాత్, లక్నో నిలిచాయి. ఇక డిఫెండింగ్ ఛాంపియన్స్ సీఎస్‌కే, 5 సార్లు ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ ఈసారి తీవ్రంగా నిరాశ పరిచాయి.

## ఐపీఎల్‌లో ధావన్ అరుదైన ఫీట్.. కోహ్లి రికార్డు బద్దలు..!

ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ స్టార్ ఓపెనర్ శిఖర్ ధావన్ అరుదైన రికార్డు సాధించాడు. ఐపీఎల్‌లో అత్యధిక సార్లు 50 పైగా పరుగులు సాధించిన తొలి భారత ఆటగాడిగా ధావన్ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్-2022లో భాగంగా మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్ధసెంచరీతో మెరిసిన ధావన్ ఈ ఘనత సాధించాడు. ఇదిలా ఉంటే ఇప్పటికే 48 సార్లు 50 పరుగుల స్కోరు దాటిన విరాట్ కోహ్లిని ఈ మ్యాచ్‌లో ధావన్ వెనుక్కి నెట్టాడు. 217 మ్యాచ్‌ల్లో 48 సార్లు 50 పైగా పరుగులు కోహ్లి సాధించగా.. 202 ఇన్నింగ్స్‌లలోనే 49 సార్లు 50 పైగా పరుగులు చేశాడు. ఇక ఓవరాల్‌గా 57 సార్లు 50 పైగా పరుగులు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ తొలి స్థానంలో కొనసాగుతుండగా.. ధావన్ రెండో స్థానంలో నిలిచాడు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190